సూర్య
www.suryaa.com
ప్రజ్ఞ
suryaapragna71@gmail.com
బుధవారం 6 మార్చి 2024
పేజీలు 12



1102 పోస్టులతో
TSDSC నోటిఫికేషన్



ఏ.పి.పి.ఎస్.సి
గ్రూప్-2 గైడెన్స్

# ప్రిలిమ్స్ పారంతో..
# మెయిన్స్‌లో ముందుకు...

General English ★ DSC మనోవిజ్ఞానశాస్త్రం



భారతదేశ చరిత్ర




ఎకానమి




తెలంగాణా జాగ్రఫీ

# ఏ.పి.పి.ఎస్.సి గ్రూప్-2 గైడెన్స్

# ప్రిలిమ్స్ పాఠంతో మెయిన్స్‌లో ముందుకు...

**ఎ.పి.పి.ఎస్.సి. గ్రూప్-2 ప్రిలిమ్స్ జరిగి పదిరోజులు అవుతోంది. కానీ ఉద్యోగార్థులు ఎంతో సందిగ్ధంలో ఉన్నారు. మెయిన్స్‌కి సిద్ధంగా లేరు. ప్రిలిమ్స్ బాగా రాసిన వారిలోనూ, రాయని వారిలోనూ ఒకటే సందిగ్ధత నెలకొని ఉంది. ప్రిలిమ్స్ వాయిదా అనే పసలేని పుకార్లు ఒకవైపు, రెండోది 1:100 రేషియో తీస్తారా? అనేది మరో వైపు. ఈ రెండు అంశాల నడుమ ఉద్యోగార్థులు నలిగిపోతున్నారు.**

ముఖ్యంగా ఈసారి ప్రిలిమ్స్ రాసిన వారందరూ నాలుగేళ్ళ నుండి బాగా చదివినారు. కనుక 150 మార్కుల ప్రిలిమ్స్ పేపర్‌లో 50 నుండి 70 మార్కుల వరకు ఏకబిగిన చక్కగా జవాబులు గుర్తించి వచ్చారు. కానీ మెయిన్స్‌కి అందుకోవటానికి ఈ మార్కులు చాలవేమో అని మిగిలిన బిట్లను దాదాపుగా తెలియక పోయినా ఏదో ఒకటి రైటు కాదా!?, కాబోదా!? అని ఏకబిగిన బబుల్‌చేసి వచ్చేసారు. దీనితో నెగిటివ్ మార్క్ దెబ్బకి 50లు, 60లు వచ్చినవారందరూ 20 మార్కులకి పడిపోయారు. నెగిటివ్ మార్కుల జోలికి అసలు వెళ్ళనివారు మాత్రం సేఫ్ జోన్‌లో ఉన్నారు.

ప్రిలిమ్స్ పేపర్ ఖచ్చితంగా టఫ్. అందులో సందేహం లేదు. అందరూ ఫీలయిన విషయం ఇది. కానీ 90% మంది ఉద్యోగార్థులు మాత్రం నెగిటివ్ మార్కు మేనేజ్‌మెంట్ కుదరక మార్కులు కోల్పోయారు.

**1:100 రేషియోలో జనరల్ కటాఫ్ ఉంటుందా?**

సరే 1:100 రేషియోలో జనరల్ కటాఫ్ ఉంటుందా? లేదా? అనేది తెలియడానికి కొంత సమయం పడుతుంది. ఈ లోగా సమయం సంహారం అవుతుంది కదా! అలా కాకుండా ఉండటానికి మెయిన్స్‌కి ప్రిపరేషన్ మొదలు పెట్టండి. మీకు కూడా ఒక అంచనా ఉంటుంది. 1:50 తీస్తే 30 మార్కులు పైబడిన వారు, 1:100 తీస్తే 20 మార్కులు పైబడిన వారు మెయిన్స్‌కి ప్రిపేర్ అవ్వవచ్చు అనేది ఒక అంచనా. ఇది అంచనా మాత్రమే. మార్కులు అటు పెరగనూ వచ్చును, ఇటు తగ్గనూ వచ్చును. డైలమా వద్దు. మెయిన్స్ ప్రిపరేషన్ ప్రారంభించండి.

**మెయిన్స్ కు నాలుగు నెలల సమయం...**

జూన్ లేదా జులైలో మెయిన్స్ ఉండొచ్చని ఎపిపిఎస్‌సి ప్రకటించింది. మెయిన్స్ ఎగ్జాం జులై అనుకుంటే, మన చేతిలో సరిగ్గా నాలుగు నెలల సమయం ఉంది. ఈ నాలుగు నెలల సమయంలో మిమ్మలను గట్టెక్కించే సబ్జెక్టులు ఏవి? ముంచే సబ్జక్టులేవో మనం తెలుసుకోవాలి. దానిని బట్టి వాటి ప్రిపరేషన్ ప్రిఫరెన్స్‌ను మనం అంచనా వేయగలం.

**మెయిన్స్‌లో గట్టెక్కించే సబ్జక్టులు**

ఉమ్మడి రాష్ట్రంలో గ్రూప్-2 జరిగినప్పటినుండి ఉద్యోగార్థులు జాబ్ కొట్టడానికి కారణం అయిన సబ్జక్టులు ముఖ్యంగా రెండు. ఒకటి ఎ.పి. హిస్టరి, రెండవది పాలిటీ. ఈ రెండు సబ్జెక్టులు మిమ్మలను గ్రూప్-2 జాబ్‌లో కూర్చోబెడతాయి. ఏవిధంగా అయితే ప్రిలిమ్స్‌లో మీ కొరకు బలంగా జాగ్రఫీ, ఇండియన్ హిస్టరీ నిలబడినవో అలానే మెయిన్స్‌లో మీ కోసం అత్యధిక స్కోరింగ్ చేసే సబ్జెక్టులు ఎ.పి.హిస్టరీ మరియు పాలిటీలు. ఈ రెండు కలిసి ఉన్న పేపర్‌లో 140 మార్కుల వరకునూ స్కోర్ చేయవచ్చు. ఎ.పి. హిస్టరీలో 75 మార్కులకి గాను 65పైబడి కూడా స్కోర్ చేయ వచ్చు. నెగిటివ్ మార్కుల జోలికెళ్ళవద్దు. తెలియని దానికి ఆన్సర్‌లు గుర్తించే సాహసం చేయవద్దు. సాహసాలు చేస్తే తగిలిన ప్రిలిమ్స్ దెబ్బను మనం అసలు మరచిపోలేము. కనుక ఎ.పి. హిస్టరీ సబ్జెక్టుతో మెయిన్స్ ప్రిపరేషన్‌ను ప్రారంభించండి. ఎందుకంటే హిస్టరీ మారదు కనుక చదివేసి ఒక పక్కన పెట్టుకుంటే రెండోసారి రివిజన్‌కి ఉపయోగపడుతుంది. ప్రశ్నల సరళి మారింది కనుక అడిగే ప్రశ్నలు విచిత్రంగా అడుగుతున్నారు. కనుక ఆ దిశను మనం దృష్టిలో ఉంచుకొని ప్రిపేరవ్వాల్సి ఉంటుంది. అలానే పాలిటీ సబ్జెక్ట్ కూడా ఆర్టికల్స్, వాటితో పాటు సబ్ క్లాజులు కూడా అడుగుతున్నారు. పాలిటీ ప్రశ్నలు కొంత సివిల్స్ స్థాయిని పోలి ఉంటున్నాయి. తస్మాత్ జాగ్రత్త. అంతే కాదు, కరెంట్ పాలిటీని అడుగు తున్నారు. దానినీ గుర్తుపెట్టుకోవాలి. రీసెంట్ రాజ్యాంగ పరమయిన కేసులు కూడా అడుగుతున్నారు. ఒక్కటి నిజం. మిమ్మలను మెయిన్స్‌లో గట్టెక్కించేవి మాత్రం ఎ.పి. హిస్టరీ మరియు పాలిటీ సబ్జెక్టులు.

**ఇబ్బంది పెట్టేవి :**

ఎకానమీలో ఇబ్బంది పెట్టాలనుకొని గనుక ప్రశ్నలు ఇస్తే జవాబులు గుర్తించడం చాలా కష్టం. కనుక ఎకానమీతో జాగ్రత్త. సిలబస్ కూడా ఎక్కువ గానే ఉంటుంది. ఇంతకు మునుపు గ్రూప్-2లో ఎకానమీ 150 మార్కులకి ఉండేది. అయితే ఇంచు మించుగా అదే సబ్జెక్టుని ఏవో రెండు మూడు చాప్టర్‌లు మాత్రమే తొలగించి మిగిలినవన్నీ 75 మార్కులకు గానూ సర్దేశారు. అంటే మార్కులు తక్కువ, సిలబస్ ఎక్కువ. గతంలో 150 మార్కులకి చదివిన ఎకానమీ ఇప్పుడు 75 మార్కులకే చదవాల్సి ఉంది. అదీ కాక ఎకానమీలో కామన్‌గా అందరికీ ఒకేరకమయిన మార్కులు వస్తాయి. పేపర్ కఠినంగా ఇచ్చినా, సులువుగా ఇచ్చినా ఎకానమీలో మార్కుల్లో పెద్దగా తేడాపడదు. కానీ ఎకానమీలో కాన్సెప్ట్ తెలియకుండా జవాబులు గుర్తించడం కష్టం. కనుక కాన్సెప్ట్‌ని కనుగొని ఆనక జవాబులు గుర్తించగలం. జాతీయాదాయం, తలసరి ఆదాయం లాంటి బేసిక్ భావనలు తెలియకుండా ఎకానమీని అది ఏ రూపాణా ఉన్నా జవాబులు గుర్తించడం కష్టం.

**మెయిన్స్ ఎగ్జాం జులైలో అనుకుంటే, మన చేతిలో సరిగ్గా నాలుగు నెలల సమయం ఉంది. ఈ నాలుగు నెలల సమయంలో మిమ్మలను గట్టెక్కించే సబ్జెక్టులు ఏవి? తెలుసుకోవాలి. దానిని బట్టి మీ ప్రిపరేషన్ మలచుకోవాలి. ప్రిలిమ్స్‌లో మీ స్కోరింగ్‌కు జాగ్రఫీ, ఇండియన్ హిస్టరీ ఎలా బలంగా నిలబడినవో అలానే మెయిన్స్‌లో మీ కోసం అత్యధిక స్కోరింగ్ చేసే సబ్జెక్టులు ఎ.పి. హిస్టరీ మరియు పాలిటీ అని చెప్పొచ్చు. ఎకానమీలో మార్కులు తక్కువ, సిలబస్ ఎక్కువ. సైన్స్ & టెక్నాలజీలో కూడా సిలబస్ భారీగా ఉంది, కంప్యూటర్ బేస్డ్ టెక్నాలజీని సైతం సిలబస్‌లో చొప్పించారు. కనుక ఎకానమీ మరియు సైన్స్ & టెక్నాలజీతో ఈసారి జాగ్రత్త. నెగిటివ్ మార్కులపై దృష్టి సారించండి. ప్రిలిమ్స్ పాఠంతో మెయిన్స్‌లో ముందుకు వెళ్లండి.**



**సైన్స్ & టెక్నాలజీ :**

ఈ సారి మెయిన్స్‌కి ఈ సబ్జెక్టు కొత్త. ప్రిలిమ్స్‌లోని సొసైటీ లాంటిదే ఇది. అయితే సైన్స్ & టెక్నాలజీ గతంలో ప్రిలిమ్స్ జనరల్ స్టడీస్‌లో చదివారు. కాని అపుడు చదివింది పది లేదా పదిహేను మార్కులకే. ఇపుడు 75 మార్కులకున్నది. సిలబస్ కూడా హెవీ స్టాండర్డ్‌తో ఉంది. లేటెస్ట్ టెక్నాలజీని కూడా సిలబస్‌లో పెట్టినారు. కనుక సిలబస్‌లోని సూక్ష్మ అంశాలను కూడా పసి గట్టాలి. ఒకరకంగా విజయావకాశాలను దెబ్బతీసేది సైన్స్ & టెక్నాలజీనే. కనుక ఈ సబ్జెక్టుని జాగర్తగా ప్రిపేర్ కావాలి. కంప్యూటర్ బేస్డ్ టెక్నాలజీని సిల బస్‌లో చొప్పించారు.

సైన్స్ టెక్నాలజీ కొరకు ఒక మంచి పుస్తకం మరియు సామాజిక మాద్యమాలలో మనకు ఉపయోగపడే సాంకేతిక అంశాలను, మరియు ఉపయోగపడే యూట్యూబ్ వీడియోలను ఉపయోగించు కోవాలి. బి.టెక్.,లోని కొన్ని సబ్జెక్టుల లోని అంశాలను కూడా సైన్స్ & టెక్నాలజీలో చేస్తారు. ఒకసారి సబ్జెక్టును సూక్ష్మంగా పరిశీలిస్తే మీకు తెలుస్తుంది. కనుక ఎకానమీ మరియు సైన్స్ టెక్నాలజీతో ఈసారి జాగ్రత్త. ఇవి దెబ్బకొట్టే ప్రమాదం పొంచి ఉంది. కనుక పరీక్షకు నాలుగు నెలల సమయం ఉంది కాబట్టి ముందు గాని జాగర్తపడి బాగా కాన్సెప్ట్ బేస్‌డ్‌తో ప్రిపేరవ్వడం మంచిది. అది కాక నేను గమనించిన దానిని బట్టి సైన్స్ & టెక్నాలజీ సబ్జెక్టుకి ప్రిపరేషన్ బాగా సమయం పడుతుంది. వీలయినంతవరకు సమయాన్ని కేటాయించి ప్రిపేర్ కావాల్సి ఉంటుంది.

కనుక ఎ.పి.హిస్టరీ పాలిటీలలో స్కోరింగ్ పెంచుకుంటూ ఎకానమీతో జాగర్తపడుతూ సైన్స్ & టెక్నాలజీని తేలికగా తీసుకోకుండా ముందునుంచి మెయిన్స్‌కి ప్రిపరేషన్ వ్యూహాలు కూర్చుకుంటూ ఉండాలి. ఎంతగా ఆలోచించాలంటే ఒక శాస్త్రవేత్త లాగా. ప్రశ్నల సరళి మారుతోంది. వడపోత సిద్ధాంతం బలంగా ఉంది. ఏ చిన్న ఛాన్స్‌దొరికినా మీరు ఫిల్టర్ అయిపోతారు. కనుక మెయిన్స్ ప్రిపరేషన్ జాగ్రత్త. ఎలర్ట్‌గా ఉండండి.



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238



గ్రూప్-2 కటాఫ్ 1:100 రేషియోకు పెంచాలని ఏపీపీఎస్సీ మెంబర్ పరిగె సుధీర్‌ను రఫి సార్ ఆధ్వర్యంలో గ్రూప్ 2 అభ్యర్థులు విజయవాడలోని ఏపీపీఎస్సీ ఆఫీసులో కలిసి వినతిపత్రం సమర్పించారు.

## తెలంగాణ లాసెట్-2024 నోటిఫికేషన్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లా కాలేజీల్లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి మూడు, అయిదేళ్ల లా కోర్సుల్లో ప్రవేశాలకు లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీఎస్ లాసెట్- 2024), తెలంగాణ పీజీ లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీఎస్ పీజీఎల్‌సెట్-2024) నోటిఫికేషన్లను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి (టీఎస్‌సీహెచ్‌ఈ) విడుదల చేసింది. ఈ ప్రవేశ పరీక్షల ద్వారా మూడు సంవత్సరాల ఎల్‌ఎల్‌బీ కోర్సు, ఐదు సంవత్సరాల ఎల్‌ఎల్‌బీ, రెండేళ్ల ఎల్‌ఎల్‌ఎం కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహిస్తోంది. అర్హులైన అభ్యర్థులు మార్చి 1 నుంచి ఏప్రిల్ 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. జూన్ 3వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు, మూడేళ్ల ఎల్‌ఎల్‌బీ కోర్సుల్లో ప్రవేశాలకు ఏదైనా గ్రాడ్యుయేట్ డిగ్రీ అర్హత ఉండాలి. అయిదేళ్ల ఎల్‌ఎల్‌బీ కోర్సుకు ఇంటర్మీడియట్ అర్హత, ఎల్‌ఎల్‌ఎం కోర్సుకు ఎల్‌ఎల్‌బీ లేదా బీఎల్ ఉత్తీర్ణులై ఉండాలి.

**పరీక్ష విధానం..**

జూన్ 3వ తేదీన ఉదయం, మధ్యాహ్నం.. రెండు షిఫ్టుల్లో రాత పరీక్ష జరుగుతుంది. మొత్తం 120 మార్కులకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ప్రవేశ పరీక్షలో కనీసం 35 శాతం మార్కులు అంటే 42 మార్కులు సాధించాలి. షెడ్యూల్ కులాలు లేదా ట్రైబల్ కులాలకు చెందిన అభ్యర్థులకు ప్రవేశ పరీక్షలో ఎలాంటి పరిమితులు లేవు. లాసెట్ ఇంగ్లిష్/ తెలుగు, ఇంగ్లిష్/ ఉర్దూ మూడు భాషల్లో జరుగుతుంది. పీజీఎల్‌సెట్ మాత్రం ఇంగ్లిష్ మాధ్యమంలో మాత్రమే ఉంటుంది.

**దరఖాస్తు విధానం..**

ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఏప్రిల్ 15, 2024వ తేదీ లోపు ఎలాంటి ఆలస్య రుసుము చెల్లించకుండా దరఖాస్తు చేసుకోవచ్చు. ఆలస్య రుసుముతో మే 25వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది. దరఖాస్తు సమయంలో లాసెట్ 2024కు రూ.900, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులు రూ.600లు రిజిస్ట్రేషన్ ఫీజు కింద చెల్లించాలి. పీజీఎల్‌సెట్ 2024కు రూ.1100, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులు రూ.900 రిజిస్ట్రేషన్ ఫీజు కింద చెల్లించాలి.

**ముఖ్యమైన తేదీల వివరాలు..**

ఆన్‌లైన్ దరఖాస్తు తేదీలు: మార్చి 01, 2024 నుంచి ఏప్రిల్ 15, 2024 వరకు.

రూ.500 ఆలస్య రుసుముతో దరఖాస్తు చివరి తేదీలు: ఏప్రిల్ 25, 2024.

రూ.1000 ఆలస్య రుసుముతో : మే 5, 2024.

రూ.2000 ఆలస్య రుసుముతో : మే 15, 2024.

రూ.4000 ఆలస్య రుసుముతో : మే 25, 2024.

టీఎస్ లాసెట్- 2024, టీఎస్ పీజీఎల్‌సెట్-2024 పరీక్షల నిర్వహణ తేదీ: జూన్ 03, 2024.

- ఏపీ ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్), ఏపీ టీచర్ నియామక పరీక్ష (ఏపీ టీఆర్‌టీ)ల మధ్య సముచిత సమయం ఉండేలా షెడ్యూల్ మార్చాలని ఏపీ హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

# భారతదేశ చరిత్ర

## APPSC,TSPSC GROUP-1.2, JL, DL, SET, Other Competitive Exams

1. 'హింద్' అనే పదాన్ని మొదటగా హిందు (భారత దేశం) ప్రజలను ఉద్దేశించి వాడినది ఎవరు?
   ఎ. గ్రీకులు బి. రోమన్‌లు
   సి. చైనీయులు డి. అరబ్బులు
✦ ( దీనికి జవాబు అరబ్బులు)

2. ఏ రాజ్యకాలంలో గ్రామపాలన గొప్పగా ఉన్నదని చెప్పబడింది?
   ఎ. పాండ్య బి. పల్లవ
   సి. చోళ డి. చాళుక్య
✦ ( చోళులు)

3. గుప్తుల కాలంలో వైద్యశాస్త్రంలో సంబంధం కలిగిన వారు ఎవరు?
   ఎ. సౌమిల్య బి. శుద్రక
   సి. షణ్మక డి. శుశ్రూతుడు
✦ ( శుశ్రూతుడు)

4. భారత దేశ విభజన జరిగినప్పుడు భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎవరు?
   ఎ. జె.బి. కృపలానీ
   బి. సి. రాజగోపాలచారి
   సి. జవహర్‌లాల్ నెహ్రూ
   డి. మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్
✦ ( జె.బి. కృపలానీ)

5. వినోభాభావే భూదానోద్యమం తొలిరోజుల్లో కింది వానిలోని ఏ ప్రాంతం సంబంధం కలిగి ఉంది?
   ఎ. ఉదయగిరి బి. రాపూర్
   సి. పోచంపల్లి డి. వెంకటగిరి
✦ ( పోచంపల్లి (నల్గొండ) )

6. ఈకింది పట్టణాల్లో ఎక్కడ లింగరాజు ఆలయం ఉంది?
   ఎ. భువనేశ్వర్ బి. బీజాపూర్
   సి. కోల్‌కతా డి. శ్రావణ బెల్గోళా
✦ ( భువనేశ్వర్ (ఒడిశా))

7. కిందివారిలో ఎవరు భారత దేశం స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత భారత జాతీయ కాంగ్రెస్‌ను రద్దు చేయాలని సిఫార్సు చేశారు?
   ఎ. సి. రాజగోపాలాచారి
   బి. ఆచార్య కృపలానీ
   సి. మహాత్మాగాంధీ
   డి. జయప్రకాష్ నారాయణ్
✦ ( మహాత్మాగాంధీ)

8. 1930లో మహాత్మాగాంధీ సహాయ నిరాకరణ ఉద్యమం ప్రారంభించిన స్థలం ఏది?
   ఎ. సేవాగ్రామ్ బి. దండి
   సి. సబర్మతి డి. వార్ధా
✦ (దీనికి జవాబు సబర్మతి. దండి కాదు.)

9. ఆర్యులు భారత దేశానికి ఎక్కడ నుండి వచ్చారు?
   ఎ. పశ్చిమాసియా బి. తూర్పు ఆసియా
   సి. మధ్యాసియా డి. ఉత్తరాసియా
✦ (జవాబు మధ్యాసియా.)

10. ఆర్యులది ఆర్కిటిక్ ప్రాంతమని నమ్మినవారు ఎవరు?
   ఎ. బాలగంగాధర్ తిలక్
   బి. మాక్స్‌ముల్లర్
   సి. స్వామి వివేకానంద
   డి. డేవిడ్ ఈస్టరన్
✦ ( జవాబు బాలగంగాధర్ తిలక్.)

11. గాయత్రీ మంత్రం ఏ వేదంలో లిఖించబడింది?
   ఎ. రుగ్వేదం బి. యజుర్వేదం
   సి. సామవేదం డి. అధర్వణవేదం
✦ దీనికి జవాబు రుగ్వేదం (రుగ్వేదంలోని గాయత్రి మంత్రం పవిత్రమైనది. ఇందులో సూర్యుడిని, సావిత్రిని స్తుతిస్తూ పవిత్ర మంత్రాలను ఆర్యులు ఆలపించారు).

12. రుగ్వేదంలోని గాయత్రి మంత్రం ఎవరిని స్తుతిస్తుంది?
   ఎ. గాయత్రిని బి. ఇంద్రుడిని
   సి. శిశుడిని డి. సూర్యుని
✦ ( సూర్యుని)

13. మీరాబాయి ఎవరి శిష్యురాలు?
   ఎ. లార్డ్ శివ బి. లార్డ్ రామ
   సి. లార్డ్ కృష్ణ డి. లార్డ్ వెంకటేశ
✦ ( లార్డ్ కృష్ణ )

14. బెంగుళురు నిర్మాత ఎవరు?
   ఎ. దేవెగౌడ బి. కెంపెగౌడ
   సి. సదాశివరాయ డి. పైవారెవరూ కాదు
✦ ( కెంపెగౌడ మరియు వరప్పగౌడ )

15. పంచారామాల్లో ఒకటైన క్షీరారామం ఎక్కడుంది?
   ఎ. భీమవరం బి. పాలకొల్లు
   సి. పిఠాపురం డి. సామర్లకోట
✦ దీనికి జవాబు పాలకొల్లు (పశ్చిమ గోదావరి జిల్లా). ఇది వేంగి చాళుక్యుల కాలంలో నిర్మించబడింది. దీనిని మొదటి చాళుక్య భీముడు నిర్మించాడు.

16. ఆర్యులు చేసే యజ్ఞం ఏది?
   ఎ. అశ్వమేధ యజ్ఞం
   బి. రాజసూయ యజ్ఞం



   సి. వాజపేయ యజ్ఞం
   డి. హిరణ్యగర్భ యజ్ఞం
✦ **దీనికి జవాబు హిరణ్యగర్భ యజ్ఞం.** హిరణ్యగర్భ యజ్ఞం అనగా అగ్రవర్ణాల స్థాయికి చేరడానికి చేసే యజ్ఞం. ఈ యజ్ఞాన్ని ఆర్యులైన బ్రాహ్మణులు తప్ప మిగిలిన మూడు వర్ణాల వారైన క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు చేస్తారు. ఆంధ్రుల చరిత్రలో ఇక్ష్వాకుల వంశంలో ఈ రాజ్యస్థాపకుడైన వాశీష్ఠీ పుత్ర శాంతా మూలుడు హిరణ్యగర్భ యజ్ఞం చేయడం జరిగింది. మళ్లీ దక్షిణ భారత దేశ చరిత్రలో ఈ యజ్ఞాన్ని రాష్ట్రకూటులు చేశారు.

17. హనుమకొండలోని వేయి స్థంభాల గుడిని ఎవరి కాలంలో నిర్మించారు?
   ఎ. చాళుక్యులు బి. రెడ్డిరాజులు
   సి. రాష్ట్రకూటులు డి. కాకతీయులు
✦ **దీనికి జవాబు కాకతీయులు.** కాకతీయ రాజైన రుద్రదేవుడు లేదా మొదటి ప్రతాపరుద్రుడు వేయి స్థంభాల గుడిని నిర్మించాడు. ఒక కొండను దేవాలయంగా మలచడం జరిగింది. వేయి స్థంభాల గుడికున్న మరో పేరు సహస్రస్తంభ దేవాలయం లేదా రుద్రేశ్వర స్వామి ఆలయం. ఈ ఆలయపు విశిష్టత ఏమిటంటే శివుడు, సూర్యుడు, విష్ణువు దేవుళ్ల విగ్రహాలు ఆలయపు గర్భగుడిలో ఒకే చోట ఉండటం. కాకతీయుల కాలంలో తరచుగా జైన, శైవ మరియు శైవ వైష్ణవాల మధ్య తగాదాలుండేవి. కనుక అలాంటి ఘర్షణలను నివారించడానికి శివకేశవుల మధ్య బేధం లేదని చెప్పడానికి రుద్రదేవుడు ఆలయపు గర్భగుడిలో ముగ్గురు దేవుళ్ల విగ్రహాలను పెట్టించాడు. కనుకనే వేయి స్థంభాల గుడిని త్రికూటేశ్వరాలయం అని, రుద్రేశ్వర స్వామి ఆలయం అని కూడా పిలుస్తారు.

18. వేదకాలంలోని మంత్రాల్లో అతి పవిత్రమైన మంత్రం ఏది?
   ఎ. గాయత్రి మంత్రం బి. సూర్య మంత్రం
   సి. అగ్ని మంత్రం డి. మంత్ర పుష్పం
✦ (దీనికి జవాబు గాయత్రీ మంత్రం.)

19. ఆర్యుల జీవితంలోని నాలుగు ఆశ్రమాలైన బ్రహ్మచర్యం, గృహస్థు, వానప్రస్థం, సన్యాసంల గురించి చెప్పిన వేద సాహిత్యం ఏది?
   ఎ. రుగ్వేదం బి. మనుధర్మం
   సి. ఉపనిషత్తులు డి. బ్రాహ్మణం
✦ ( మనుధర్మ శాస్త్రం )

20. భద్రాచల రామదాసు అసలు పేరేది?
   ఎ. కంచర్ల రామయ్య బి. కంచర్ల గోపన్న
   సి. తూము నరసింహుడు డి. భద్రాచలం గోపన్న
✦ దీనికి జవాబు కంచర్ల గోపన్న. ఖమ్మం జిల్లా నేలకొండపల్లికి చెందిన కంచర్ల గోపన్న కుతుబ్‌షాహీల కాలంలో పాల్వంచ పరగణాకు తహసిల్దార్‌గా ఉండేవాడు. అతను ప్రజల నుంచి వచ్చిన శిస్తుతో రామాలయం నిర్మించడం జరిగింది. ఇంకా భద్రాద్రి రామశతకాన్ని పాలులూరి మల్లన రాయగా, దాశరథి శతకాన్ని కంచర్ల గోపన్న అంటే రామదాసు రాయడం జరిగింది.

21. ఉపనిషత్తుల్లో సిద్ధాంతీకరించబడిన తత్వం ఏది?
   ఎ. అద్వైతం బి. తత్వబోధన
   సి. వేదాంత డి. ధర్మశాస్త్ర
✦ **దీనికి జవాబు వేదాంత.** ఉపనిషత్తులకు ఉన్న మరో పేరు వేదాంతాలు. అసలు వేదాంతాలు అనగా మరణానంతరపు జీవితం గురించి చెప్పేవి. కనుక ఉపనిషత్తులు ఆత్మ, పరమాత్మ, జీవాత్మల గురించి చెబుతాయి. అవి 108 ఉన్నాయి.

22. 'సున్నా'ను కనుగొన్నది ఎవరు?
   ఎ. ఆర్యభట్టు బి. వరాహమిహిరుడు
   సి. భాస్కరుడు డి. పాణిని
✦ **దీనికి జవాబు ఆర్యభట్టు కాదు.** వరాహమిహిరుడు అంతకన్నా కాదు. కాని సరైన జవాబు భాస్కరుడు. రాజపుత్రుల కాలంలో భాస్కరాచార్యుడు రాసిన లీలావతి గ్రంథంలో సున్నాకు సంబంధించిన ప్రస్తావనలు ఉన్నాయి. మన నుంచి సున్నాను అరబ్బులు గ్రహించారు. ఇక గుప్తుల కాలంలో సున్నాను బ్రహ్మగుప్తుడు కనుగొనడం జరిగింది. ఇది ఏపీపీఎస్సీ ప్రకారం అని గుర్తించండి.

23. ఏ ఇద్దరు యూరోపియన్లకు 1760లో వాండ్‌వాష్ (Wandiwash) యుద్ధాలు సంభవించాయి?
   ఎ. డచ్-బ్రిటీష్
   బి. పోర్చుగీసు-స్పానిష్
   సి. ఫ్రెంచ్-బ్రిటీష్
   డి. పోర్చుగీసు-బ్రిటీష్
✦ **దీనికి జవాబు ఫ్రెంచ్ మరియు బ్రిటీష్ అని గుర్తించాలి.** ఇక్కడ వందవాష్ యుద్ధం ప్రత్యేకమైన యుద్ధం కాదు. ఈ యుద్ధం ఆంగ్లేయులకు, ఫ్రెంచి వారికి, మూడో కర్ణాటక యుద్ధంలో భాగంగా జరిగింది. ఈ యుద్ధంలో ఫ్రెంచి వారు ఓడిపోయారు. 1763 నాటికి ఫ్రెంచి వారు తమ స్థావరమైన పాండిచ్చేరిని వదిలేసి, భారత్ నుండి శాశ్వతంగా వెళ్లిపోయారు. పాండిచ్చేరికి ఉన్న మరోపేరు పుదుచ్చేరి. దీనికున్న మన తెలుగు పేరు వాలికొండాపురం.

24. ప్లాసీ యుద్ధం ఎవరి మధ్య జరిగింది?
   ఎ. హైదరాలీ-ఈస్ట్ ఇండియా కంపెనీ
   బి. మీర్ ఖాసిమ్, షుజాద్దౌలా-ఈస్టిండియా కంపెనీ
   సి. టిప్పు సుల్తాన్-ఈస్టిండియా కంపెనీ
   డి. సిరాజుద్దౌలా-ఈస్టిండియా కంపెనీ
✦ **దీనికి జవాబు సిరాజుద్దౌలా మరియు ఈస్టిండియా కంపెనీ మధ్య జరిగింది.** ప్లాసీ యుద్ధం ద్వారానే ఆంగ్లేయులు భారత దేశంలోని బెంగాల్‌లో రాజకీయాధికారం స్థాపించగలిగారు. 1757లో జరిగిన ప్లాసీ యుద్ధంలో మీర్‌జాఫర్ సేనాని కుట్ర ఫలితంగా సిరాజుద్దౌలా ఓడిపోవడం జరిగింది. రాబర్ట్ క్లైవ్ గెలిచాడు. ఇకపోతే హైదరాలీ, టిప్పు సుల్తాన్‌లకు-ఈస్టిండియా కంపెనీకి మధ్య జరిగిన యుద్ధాలను మైసూరు యుద్ధాలు అంటారు. ఇంకా మీర్‌ఖాసిమ్, షుజాఉద్దౌలాకు ఈస్టిండియా కంపెనీ మధ్య జరిగిన యుద్ధాన్ని బక్సర్ యుద్ధం (1764) అంటారు. ఈ యుద్ధం ద్వారా బ్రిటీష్‌వారు బెంగాల్, బీహార్, ఒరిస్సాల్లో దివానీ అధికారాన్ని పొందారు. దివానీ అధికారం అంటే శిస్తు వసూలు అని అర్థం.

25. తెలంగాణాలో మెదటి గ్రంథాలయం ఏ సంవత్సరంలో స్థాపించబడింది?
   ఎ. 1929 బి. 1930
   సి. 1931 డి. 1901
✦ దీనికి జవాబు 1901.
   తెలంగాణా జాతీయోద్యమంలో భాగంగా కొమర్రాజు వెంకట లక్ష్మణరావు తెలంగాణా ప్రాంతంలో తొలి గ్రంథాలయాన్ని 1901లో హైదరాబాద్‌లోని సుల్తాన్ బజార్‌లో స్థాపించారు. అదే శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయం. అనంతరం కొమర్రాజు వారు 1904లో హనుమకొండలో రాజరాజ నరేంద్ర ఆంధ్ర భాషానిలయం స్థాపించారు. 1905లో సికింద్రాబాద్‌లో ఆంధ్ర సంవర్ధిని గ్రంథాలయం స్థాపించారు. అలాగే నిజామాబాద్‌లో ప్రతాపరుద్ర ఆంధ్ర భాషా నిలయం పేరిట గ్రంథాలయాలను ఏర్పాటు చేశారు. తెలంగాణా జాతీయోద్యమంలో భాగంగా ఈ గ్రంథాలయాల పాత్ర ఎంతో సముచితం అయినది. ఈగ్రంథాలయాలు తెలుగువారి ప్రాచీన చరిత్రను, తెలుగు సంస్కృతిని ప్రజల్లో తట్టిలేపి నిజామ్ నవాబును దించివేయడానికి గురుతర బాధ్యతను నిర్వహించాయి.

26. ఆర్యులు తొలిసారిగా భారత దేశంలో నివశించిన ప్రాంతం ఏది?
   ఎ. ఆర్యావర్తనం బి. బ్రహ్మావర్తనం
   సి. గంగానదిలోయ డి. దక్షిణాపథం
✦ దీనికి జవాబు బ్రహ్మావర్తనం.
   బ్రహ్మావర్తనం అనగా సప్తసింధూ ప్రాంతం. అనగా సింధూనది మరియు దాని ఉపనదులైన రావి, బియాస్, జీలం, చీనాబ్, సట్లెజ్‌లతో పాటు సరస్వతి నదిని కలిపి సప్తసింధు ప్రాంతం అంటారు. ఇక ఆర్యులు ఇండియాలో మొదటగా నివశించిన ప్రాంతం పంజాబ్. సట్లెజ్ నది అని గుర్తుంచుకోవాలి.

KGH ACADEMY HYDERABAD

సూర్య

బుధవారం 6 మార్చి 2024

# GENERAL ENGLISH for All Competitive Exams

## SPOT THE ERROR

01. During an earthquake, / it is advised to take / cover above a / to save your life.
(a)-cover above a table
(b) During an earthquake,
(c) it is advised to take
(d) to save your life.

02. He used to reply / that the only place / for which he went / was the town library.
(a) was the town library
(b) for which he went
(c) He used to reply
(d) that the only place

03. The child was / gazing longingly / at the toy.
(a) gazing longingly (b) at the toy
(c) No error (d) The child was

04. Parts of the following sentence have been underlined and given as options. Select the option that contains an error.
Has Gita any, previous knowledge of work with junior colleagues?
(a) with (b) Has
(c) any (d) work

05. One can never imagine / how hot it gets in Delhi / unless one doesn't go / there in person.
(a) One can never imagine
(b) unless one doesn't go
(c) how hot it gets in Delhi
(d) there in person.

06. Neither the doctors nor/ the nurse were present / when the patient / reached the hospital.
(a) Neither the doctors nor
(b) the nurse were present
(c) when the patient
(d) reached the hospital.

07. She, often, accuses him for a lack of morality.
(a) She often (b) a lack of morality
(c) No error (d) accuses him for

08. There was no denying the fact / that King Lear confided to / his daughter Cordelia /more than anybody else.
(a) that King Lear confided to
(b) There was no denying the fact
(c) more than anybody else.
(d) his daughter Cordelia

09. Select portion that contains a grammatical error in the underlined
I have never played any game of side this track during the season
(a) I have never played any game off side this track during the season
(b) I have never played any game of side this track during the season
(c) I have never played any game off side this track during the season
(d) I have never played any game off side this track during the season.

10. There is a whole world / out there that / is invisible from / the naked eye.
(a) the naked eye(b) is invisible from
(c) There is a whole world
(d) out there that

11. Select the option that contains a grammatical error in the underlined portion.
There are three cupholders placed on the cupboards of the secretariat table.
(a) There are three cupholders placed on the cupboards of the secretariat table.
(b) There are three cupholders placed on the cupboards of the secretariat table.
(c)There are three cupholders placed on the cupboards of the secretariat table.
(d) There are three cupholders placed on the cupboards of the secretariat table.

12. The manager told her that / she should be a bit more / careful while executed the / orders of the company.
(a) The manager told her that
(b) she should be a bit more
(c) orders of the company
(d)careful while executed the

13. Amla juice / is rich with / Vitamin C. / no error
(a) Vitamin C (b) Amla juice
(c) No error (d) is rich with

14. I had walked / for most of the day / to Kanpur and then / get on the train by Mumbai.
(a) I had walked
(b) to Kanpur and then
(c) get on the train by Mumbai
(d) for most of the day

15. The jury was not happy with the performance / and was quite harsh. / The singer took / their criticism in heart.
(a) The jury was not happy with the performance
(b) The singer took
(c) their criticism in heart.
(d) and was quite harsh.

16.He will make mistakes, but he will learn / by making mistakes. So, dear parents, / once you put the money in your / children's little pockets, forget all on it.
(a)children's little pockets, forget all on it
(b)once you put the money in your
(c)by making mistakes. So, dear parents,
(d)He will make mistakes, but he will learn

17.After seeing that Shreya / was in trouble, / Rahul quietly stepped up to help.
(a) Rahul quietly stepped up to help
(b) After seeing that Shreya
(c) was in trouble
(d) No error

18.Select the option that contains a grammatical error in the underlined portion
(a) There are no tables at the classroom.
(b) There are no tables at the classroom.
(c) There are no tables at the classroom.
(d) There are no tables at the classroom.

19. He always / aimed highly / in life.
(a) No error (b) in life
(c) aimed highly (d) He always

20. I am having trouble / deciding in / a gift for them. / no error
(a) a gift for them.
(b) No error
(c) am having trouble
(d) deciding in

21. You must / be hurry, / otherwise you will / miss the train.
(a) miss the train. (b) be hurry,
(c) You must
(d) otherwise you will

22. The boy had run away / because he couldn't stand / his father beat him / for one more day.
(a) his father beat him
(b) because he couldn't stand
(c) The boy had run away
(d) for one more day

23.Bobo was / very richer than Jim / as he had illicitly accumulated / all his wealth.
(a) very richer than Jim
(b) all his wealth.
(c) as he had illicitly accumulated
(d) Bobo was

24. They all, except Shirin, were very sad / during the farewell party given / to the teacher retiring, and her indifference were well noticed.
(a) They all, except Shirin, were very sad
(b) during the farewell party given
(c) indifference were well noticed
(d) to the teacher retiring, and her

25. Her concerts/are very admired/by the foreigners/no error.
(a) are very admired
(b) by the foreigners.
(c) No error
(d) Her concerts

26. He does not / know how to / draw quickly / and straightly.
(a) and straightly (b) He does not
(c) know how to (d) draw quickly

27.He knows that / he has no other option / but to work hard.
(a) He knows that (b) but to work hard
(c) he has no other option ( d ) No error

28.She has / a habit of / spending against / her means.
(a) her means (b) She has
(c) spending against (d) a habit of

29.The article that she wrote / for the last week's Sunda! supplement / fairly criticises / the abuse of mobile phones.
(a) The article that she wrote
(b) for the last week's Sunday Supplement
(c) the abuses of mobile phones.
(d) fairly criticises

30. Mother said that / it was quite all right / for her to upset / for scoring less.
(a) Mother said that
(b) No error
(c) for scoring less.
(d) for her to get upset

31. She has / not written / a single novel / by three years.
(a) not written (b) She has
(c) by three years
(d) a single novel

32. The scooter that / I am using / these days is belonging / to my brother.
(a) to my brother
(b) I am using
(c) The scooter that
(d) these days is belonging

33.She is quiet a generous woman / to have donated / such a large amount / for the flood affected people.
(a) to have donated
(b) for the flood affected people.
(c) such a large amount
(d) She is quiet a generous woman

34.Parts of the following sentence have been underlined and given as options. Select the option that contains an error. I told Rahu on wait for two hours at the bus stop.
(a) at (b) for
(c) told (d) on

35.Huda lived in /the southern part/off Germany.
(a) off Germany (b) the southern part
(c) No error (d) Huda lived in

### ANSWERS

1.a 2. b 3.c 4.d 5.b 6.b 7.d 8. a
9. b 10.b 11.b 12.d 13.d 14.c 15.c 16.a
17.d 18.d 19.c 20. d 21.b 22.a 23.a 24.c
25. a 26.a 27.b 28. c 29.d 30.b 31.c 32.d
33.d 34.d 35.a

KVR Sir, Director,
KVR English Academy
Dilsukh Nagar, Hyderabad
Cell 9391057113



# విద్య, ఉద్యోగ సమాచారం



**పీహెచ్‌డీ ప్రవేశాలు**

నల్లగొండలోని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మాటిక్, బయో కెమిస్ట్రీ, బయో టెక్నాలజీ తదితర విభాగాలలో పీహెచ్‌డీ ప్రవేశాలకు ప్రకటన విడుదలైంది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత రంగంలో పీజీ చేసి సెట్ లేదా నెట్ అర్హత సాధించి ఉండాలి.

పీహెచ్‌డీ ప్రోగ్రాం (2022-23, 2023-2024)
దరఖాస్తు చివరి తేదీ: మార్చి 13
వెబ్‌సైట్: https://www.mguniversity.ac.in

**ఎన్ఐఏబీలో క్లర్క్ పోస్టులు**

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యానిమల్ బయోటెక్నాలజీ (ఎన్ఐఏబీ) కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

పోస్టులు: క్లర్క్, మెయింటెనెన్స్ ఇంజినీర్ (ఖాళీలు: 3)
దరఖాస్తు చివరి తేదీ: మార్చి 22
వెబ్‌సైట్: http://www.niab.org.in

**నాల్కోలో గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రైయినీ పోస్టులు**

మెకానికల్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, మెటలర్జీ, కెమికల్ తదితర విభాగాలలో గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రైయినీ పోస్టుల భర్తీకి ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లోని భారత ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్ (నాల్కో) ప్రకటన విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 65% మార్కులతో బీఈ, బీటెక్, ఉత్తీర్ణతతో పాటు గేట్-2023 అర్హత సాధించి ఉండాలి. మార్చి 04 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభంకానుండగా.. ఏప్రిల్ 02 వరకు అప్లయ్ చేసుకోవచ్చు.

మొత్తం ఖాళీలు : 277
పోస్టులు: గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రైయినీ
విభాగాలు : మెకానికల్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, మెటలర్జీ, కెమికల్
వయస్సు : 30 ఏండ్లు దాటకుడదు.
అర్హతలు: బీఈ, బీటెక్, ఉత్తీర్ణతతో పాటు గేట్-2023 అర్హత సాధించి ఉండాలి.
దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం : మార్చి 04
దరఖాస్తులకు చివరితేదీ: ఏప్రిల్ 02
వెబ్‌సైట్ : https://nalcoindia.com

**ఎయిమ్స్‌లో నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు**

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ఎయిమ్స్ సంస్థల్లో నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి నిర్వహించే ఎంట్రన్స్ టెస్ట్ ప్రకటన విడుదలైంది.

పోస్టులు: నర్సింగ్ ఆఫీసర్
ఎంపిక: నర్సింగ్ ఆఫీసర్ రిక్రూట్‌మెంట్ కామన్ ఎలిజిబిలిటీ టెస్ట్ ద్వారా
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
చివరితేదీ: మార్చి 17
వెబ్‌సైట్: www.aiimsexams.ac.in

**ఎస్ఎస్‌సీ సెలక్షన్ పోస్టుల నియామక పరీక్ష 2024**

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) సెలక్షన్ పోస్టుల నియామక పరీక్ష (ఫేజ్-XII 2024)కు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా




వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల్లోని పలు విభాగాల్లో ఖాళీగా ఉన్న 2049 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టుల్లో ఎస్సీ- 255, ఎస్టీ- 124, ఓబీసీ- 456, యూఆర్-1028, ఈడబ్ల్యూఎస్- 186 కేటాయించారు. పోస్టును బట్టి 10, 12 తరగతులు, డిప్లొమా, డిగ్రీ పూర్తి చేసిన వారు ఈ పోస్టులకు అర్హులు. అర్హత ఉన్నవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. రాత పరీక్ష, స్కిల్ టెస్ట్ ద్వారా ఎంపిక చేస్తారు. దరఖాస్తులు ప్రారంభమయ్యాయి. చివరితేదీ మార్చి 18. మరిన్ని వివరాలు https://ssc.nic. in వెబ్‌సైట్ లో చూడవచ్చు. కేంద్ర ప్రభుత్వ వివిధ శాఖల్లో లైబ్రరీ అటెండెంట్, మెడికల్ అటెండెంట్, నర్సింగ్ ఆఫీసర్, ఫార్మసిస్ట్ ఫీల్డ్‌మ్యాన్, అకౌంటెంట్, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్, ల్యాబొరేటరీ అటెండెంట్, ఫోర్‌మ్యాన్, జూనియర్ ఇంజినీర్, యూడీసీ, డ్రైవర్ కమ్ మెకానిక్, టెక్నికల్ అసిస్టెంట్, సూపర్‌వైజర్, సీనియర్ ట్రాన్స్‌లేటర్, రీసెర్చ్ ఇన్వెస్టిగేటర్, కోర్ట్ క్లర్క్, సీనియర్ జియోగ్రాఫర్..మొదలైన ఉద్యోగ ఖాళీలు ఉన్నాయి

**ఎన్‌టీపీసీలో అసిస్టెంట్ మేనేజర్ పోస్టులు**

నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌టీపీసీ)లో అసిస్టెంట్ మేనేజర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

మొత్తం ఖాళీలు: 20
పోస్టులు: అసిస్టెంట్ మేనేజర్ (సేఫ్టీ) అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
చివరితేదీ: మార్చి 8
వెబ్‌సైట్: www.ntpc.co.in

**ఏపీ10వ తరగతి పరీక్షల షెడ్యూల్**

- మార్చి 18- ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-1
- మార్చి 19- సెకండ్ లాంగ్వేజ్
- మార్చి 20- ఇంగ్లిష్
- మార్చి 22- మ్యాథ్స్
- మార్చి 23- ఫిజికల్ సైన్స్
- మార్చి 26- బయాలజీ
- మార్చి 27- సోషల్ స్టడీస్
- మార్చి 28- ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-2 (కాంపోజిట్ కోర్సు)/ ఓఎస్ ఎస్ ఇ మెయిన్ లాంగ్వేజ్‌పేపర్ -1
- మార్చి 30-ఓఎస్ఎస్ఇ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2 (సంస్కృతం,అరబిక్,పర్షియన్), ఒకేషనల్‌కోర్సు పరీక్ష.

**మార్చి నెలలో ప్రభుత్వ పరీక్షల తేదీల వివరాలు**

మార్చి నెలలో జరగనున్న ముఖ్యమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల తేదీల వివరాలు ..

- ఏపీపీఎస్సీ గ్రూప్-1 సర్వీసు ప్రిలిమ్స్ పరీక్ష మార్చి 17, 2024వ తేదీన జరుగుతుంది.
- ఏపీ డీఎస్సీ 2024 ఎగ్జామ్ మార్చి 15వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరుగుతుంది.(వాయిదా పడింది)
- సీయూఈటీ పీజీ 2024 పరీక్ష మార్చి 11వ తేదీ నుంచి 28 వ తేదీ వరకు జరుగుతుంది.
- నీట్ ఎండీఎస్ 2024 ఎగ్జామ్ మార్చి 18వ తేదీ వరకు జరుగుతుంది.
- ఎన్‌సీఎల్ అసిస్టెంట్ ఫోర్‌మెన్ 2024 ఎగ్జామ్ మార్చి 4 వ తేదీ వరకు జరుగుతుంది.
- టీఎస్ బీసీ గురుకుల బ్యాక్‌లాగ్ ఎంట్రన్స్ టెస్ట్ 2024 మార్చి 3వ తేదీ వరకు జరుగుతుంది.

**లైబ్రేరియన్ పోస్టులకు ధ్రువీకరణ పత్రాల పరిశీలన**

తెలంగాణ సాంకేతిక, ఇంటర్ విద్య విభాగాల్లో లైబ్రేరియన్ పోస్టులకు మార్చి 5వ తేదీన ధ్రువీకరణ పత్రాల పరిశీలన నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ తెలిపింది. మార్చి 5న ఉదయం 10.30 గంటల నుంచి టీఎస్‌పీఎస్సీ కార్యాలయంలో ధ్రువీకరణ పత్రాల పరిశీలన ఉంటుందని పేర్కొంది. ఇప్పటికే 1:2 నిష్పత్తిలో ఎంపికైన అభ్యర్థుల జాబితాను కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. పరిశీలనకు వచ్చే జాబితాలో ఉన్న అభ్యర్థులు అందరూ చెక్‌లిస్టులోని పత్రాలు తీసుకురావాలని సూచించింది. ధ్రువీకరణ పత్రాల పరిశీలనలో ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలు సమర్పించకుంటే తదుపరి సమయం ఇవ్వబోమని కమిషన్ ఈ సందర్భంగా స్పష్టం చేసింది. షెడ్యూలు ప్రకారం పరిశీలనకు తప్పనిసరిగా హాజరుకావాలని, గైర్హాజరైన అభ్యర్థుల అభ్యర్థిత్వాన్ని నియామక ప్రక్రియలో పరిశీలించబోమని టీఎస్పీయస్సీ వెల్లడించింది.

**భారతీయ నౌకాదళంలో 242 పోస్టులు**

కేరళ ఎజిమలలోని ఇండియన్ నేవల్ అకాడమీలో షార్ట్ సర్వీస్ కమిషన్ జనవరి-2025 ప్రారంభమయ్యే కోర్సులో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది.

మొత్తం ఖాళీలు: 242 (షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్-జనవరి 2025 కోర్సు) వీటికి అవివాహిత మహిళలు, పురుషులు దరఖాస్తు చేసుకోవచ్చు. బీటెక్, ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంబీఏ విద్యార్హతలు ఉన్నవారు అర్హులు.

అకడమిక్ మార్కుల మెరిట్ ప్రకారం అభ్యర్థులను సెలక్ట్ చేసి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. ఇందులో ప్రతిభకనబరిచిన వారిని ట్రైనింగ్‌కు తీసుకుంటారు. అనంతరం సబ్ లెఫ్టినెంట్ హోదాతో విధుల్లోకి తీసుకుంటారు. ఎంపికైన అభ్యర్థులకు మంచి వేతనంతోపాటు ప్రోత్సాహకాలు లభిస్తాయి. ఈ పోస్టులన్నీ ఎగ్జిక్యూటివ్, ఎడ్యుకేషన్, టెక్నికల్ బ్రాంచీల్లో ఉన్నాయి. ఇవన్నీ లెవెల్-10 హోదా ఉద్యోగాలే. ఈ పోస్టులకు రాత పరీక్షలు లేవు. దరఖాస్తు చేసుకున్నవారిని అకడమిక్ ప్రతిభతో సెలెక్ట్ చేస్తారు. ఒక్కో పోస్టుకు నిర్ణీత సంఖ్యలో అభ్యర్థులను ఇంటర్వ్యూకు ఆహ్వానిస్తారు. ఇవి సర్వీస్ సెలక్షన్ బోర్డు SSB ఆధ్వర్యంలో జరుగుతాయి. ఇందులో విజయవంతులైనవారికి వైద్య పరీక్షలు నిర్వహించి, తుది నియామకానికి ఖరారు చేస్తారు.

వీరికి నేవల్ అకాడెమీ, ఎజిమాళలో జనవరి, 2025 నుంచి 22 వారాలపాటు సంబంధిత విభాగాల్లో తర్ఫీదునిస్తారు. ఆ తర్వాత మరో 22 వారాలు సంబంధిత విభాగానికి చెందిన కేంద్రంలో తదుపరి శిక్షణ ఉంటుంది. అనంతరం సబ్ లెఫ్టినెంట్ హోదాతో విధుల్లోకి తీసుకుంటారు. ఈ పోస్టులు షార్ట్ సర్వీస్ కమిషన్ పద్ధతిలో ఉంటాయి. ఎన్‌సీసీ సి సర్టిఫికెట్ ఉన్నవారికి అకడమిక్ మార్కుల్లో 5 శాతం సడలింపు వర్తిస్తుంది. ఇంటర్వ్యూ కేంద్రాలు బెంగళూరు, భోపాల్, విశాఖపట్నం, కోల్‌కతాలో ఉంటాయి. పైలట్, అబ్జర్వర్ పోస్టులకు మాత్రం బెంగళూరులోనే నిర్వహిస్తారు.

వెబ్‌సైట్: https://www.joinindiannavy. gov.in

## సింగరేణిలో ఉద్యోగాలు



తెలంగాణలోని కొత్తగూడెంలో ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్.. సింగరేణి బొగ్గు గనుల సంస్థల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పద్ధతిలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 272 ఎగ్జిక్యూటివ్ కేడర్/ నాన్ ఎగ్జిక్యూటివ్ కేడర్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయనున్నారు.

**పోస్టుల వివరాలు..**

ఎగ్జిక్యూటివ్ కేడర్ పోస్టుల వివరాలు:
మేనేజ్‌మెంట్ ట్రైనీ (మైనింగ్), ఈ2 గ్రేడ్ పోస్టులు: 139
మేనేజ్‌మెంట్ ట్రైనీ (ఎఫ్ అండ్ ఎ), ఈ2 గ్రేడ్ పోస్టులు: 22
మేనేజ్‌మెంట్ ట్రైనీ (పర్సనల్), ఈ2 గ్రేడ్ పోస్టులు: 22
మేనేజ్‌మెంట్ ట్రైనీ (ఐఈ), ఈ2 గ్రేడ్ పోస్టులు: 10
జూనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్, ఈ1 గ్రేడ్ పోస్టులు: 10
మేనేజ్‌మెంట్ ట్రైనీ (హైడ్రో-జియాలజిస్ట్), ఈ2 గ్రేడ్ పోస్టులు: 2
మేనేజ్‌మెంట్ ట్రైనీ (సివిల్), ఈ2 గ్రేడ్ పోస్టులు: 18
జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్, ఈ1 గ్రేడ్ పోస్టులు: 3
జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్, ఈ3 గ్రేడ్ పోస్టులు: 30
నాన్-ఎగ్జిక్యూటివ్ కేడర్‌లో సబ్-ఓవర్సీర్ ట్రైనీ (సివిల్), టి అండ్ ఎస్ గ్రేడ్-సి పోస్టులు: 16

ఆయా పోస్టులను బట్టి సంబంధిత విభాగంలో బీఈ/ బీటెక్/ బీఎస్సీలో ఇంజినీరింగ్, సీఏ/ఐసీడబ్ల్యూఏ/ సీఎంఏ / డిగ్రీ / పీజీ డిప్లొమా / ఎంబీఏ / ఎంఎస్సీ / ఎంబీబీఎస్ / డిప్లొమా లేదా తత్సమాన కోర్సులో ఉత్తీర్ణత పొంది ఉండాలి. వైద్యాధికారి పోస్టులకు మినహా మిగిలిన అన్ని పోస్టులకు గరిష్ట వయోపరిమితిపి 30 ఏళ్లుగా నిర్ణయించారు. వైద్యాధికారి పోస్టుల (జీడీఎంవో పోస్టులు)కు 45 ఏళ్లుగా గరిష్ట వయోపరిమితిని ఇచ్చారు. మిగిలిన అన్ని పోస్టులకు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 5 ఏళ్ల వరకు వయోపరిమితిలో మినహాయింపు ఇచ్చారు. రిక్రూట్‌మెంట్ టెస్ట్ (ఆబ్జెక్టివ్ టైప్), సర్టిఫికెట్ల వెరిఫికేషన్, మెడికల్ టెస్ట్ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఇతర వివరాలు అధికారిక నోటిఫికేషన్‌లో చెక్ చేసుకోవచ్చు. 1 నుంచి 18వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

**ముఖ్యమైన తేదీల వివరాలు..**

ఆన్‌లైన్ దరఖాస్తు సమర్పణకు ప్రారంభ తేదీ: మార్చి 01, 2024.
ఆన్‌లైన్ దరఖాస్తు సమర్పణకు చివరి తేదీ: మార్చి 18, 2024.

## ఆదర్శ పాఠశాలల్లో 6వ తరగతి ప్రవేశాలు




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 164 ఆదర్శ (మోడల్) పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ ఆరో తరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్ వెలువడింది. మార్చి 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. ఏప్రిల్ 21న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ఐదో తరగతి స్థాయి సిలబస్‌తో తెలుగు లేదా ఇంగ్లిష్ మీడియంలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ప్రవేశ పరీక్షలో వచ్చిన ర్యాంకు ఆధారంగా మోడల్ స్కూళ్లలో ప్రవేశాలు కల్పిస్తారు. సీట్లు పొందిన విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తారు. మోడల్ స్కూళ్లలో ఇంగ్లిష్ మీడియంలో మాత్రమే విద్యాబోధన జరుగుతుంది.

**అర్హతలు** ..విద్యార్థులు తప్పనిసరిగా సెప్టెంబర్ 1, 2009 నుంచి ఆగస్టు 31, 2013 మధ్యలో జన్మించి ఉండాలి. సంబంధిత జిల్లాలో ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన లేదా ప్రభుత్వ పాఠశాలలో 2021-22, 2022-23 విద్యాసంవత్సరాలు చదివి ఉండాలి.

ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు సమయంలో ఓసీ/బీసీ విద్యార్థులు రూ.150, ఎస్సీ/ఎస్టీ విద్యార్థులు రూ.75 చొప్పున పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ప్రవేశ పరీక్షలో ఓసీ, బీసీ అభ్యర్థులకు 35 మార్కులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కనీసం 30 మార్కులు రావాలి. విద్యార్థుల ప్రతిభ, రిజర్వేషన్ నిబంధనల మరిన్ని వివరాలకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ లేదా సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి/మండల విద్యాశాఖ అధికారిని సంప్రదించవచ్చు.

సూర్య



# TS DSC Notification 11,062 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్

తెలంగాణ రాష్ట్రంలో లక్షల మంది ఉద్యోగార్థులు ఎదురుచూస్తున్న డీఎస్సీ నోటిఫికేషన్ 2024 విడుదలైంది. పాఠశాల విద్యాశాఖ ఈ కొత్త డీఎస్సీ నోటిఫికేషన్‌ను 11,062 పోస్టుల భర్తీకి విడుదల చేసింది. మొత్తం పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్ 2,629 పోస్టులు, భాషా పండితులు 727 పోస్టులు, పీఈటీలు 182 పోస్టులు, ఎస్జీటీలు 6,508 పోస్టులు, స్పెషల్ కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్లు 220 పోస్టులు, ఎస్జీటీలు 796 పోస్టులు ఉన్నాయి.వీటి వివరాలు తెలుసుకుందాం..

**మార్చి 4 నుంచి దరఖాస్తుల ప్రక్రియ :**

తాజాగా విడుదలైన నోటిఫికేషన్ ప్రకారం మార్చి 4వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు తెలంగాణ డీఎస్సీ దరఖాస్తులను స్వీకరిస్తారు. దరఖాస్తు ఫీజు రూ.1000గా ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా 11 పట్టణాల్లో ఆన్‌లైన్ పద్ధతిలో పరీక్షలను నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన తేదీలను ప్రభుత్వం త్వరలో ప్రకటించనుంది. ఇక.. గతంలో దరఖాస్తు చేసినవాళ్లు మళ్లీ చేయాల్సిన అవసరం లేదు. కొత్త డీఎస్సీకి వాటిని పరిగణనలోనికి తీసుకుంటారు.

**2023 డీఎస్సీ రద్దు**

తెలంగాణలో 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం 2023 సెప్టెంబర్‌లో డీఎస్సీ నోటిఫికేషన్ జారీచేయగా అదే నెల 20 నుంచి అక్టోబర్ 21 వరకు దరఖాస్తులు స్వీకరించారు. నవంబరు 20 నుంచి 30 వరకు టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(టీఆర్‌టీ) పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అదే సమయంలో నవంబర్ 30న ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో టీఆర్‌టీ పరీక్షలు వాయిదా పడ్డాయి. ప్రస్తుతం 2023 డీఎస్సీ ప్రకటనను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మరికొన్ని పోస్టులను అదనంగా పెంచి తాజాగా కొత్త డీఎస్సీ 2024 నోటిఫికేషన్ విడుదల చేసింది.

**విభాగాల వారీగా ఖాళీలు :**

స్కూల్ అసిస్టెంట్ పోస్టులు - 2629
లాంగ్వేజ్ పండిట్ పోస్టులు - 727
ఎస్జీటీ పోస్టులు - 6508
పీఈటీ పోస్టులు - 182

**అర్హతలు.. నిబంధనలు**

- సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టులకు కేవలం డీఎడ్ పూర్తిచేసినవారే అర్హులు. బీఎడ్ వారు పోటీపడే అవకాశంలేదు.
- స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు (ఎస్ఏ) పోస్టులకు సంబంధిత మెథడ్‌లో బీఎడ్ పూర్తిచేసినవారు అర్హులు. నాలుగేండ్ల బీఎడ్ పూర్తిచేసినవారు సైతం పోటీపడొచ్చు.
- ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసేవారు ఇంటర్‌లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలి. దీంతోపాటు, యూజీ డీపీఈడీ కోర్సు పూర్తిచేసి ఉండాలి. డిగ్రీ పూర్తిచేసినవారు.. బీపీఈడీ కోర్సులో ఉత్తీర్ణులై ఉండాలి.
- బీఎడ్, డీఎడ్ చివరి సంవత్సరం/చివరి సెమిస్టర్ పరీక్షలు రాసినవారు కూడా దరఖాస్తులు సమర్పించవచ్చు.
- అభ్యర్థుల గరిష్ఠ వయో పరిమితికి కటాఫ్ తేదీగా 1-7-23 ను నిర్ణయించారు. ఈ తేదీలోగా 46 సంవత్సరాలలోపు గలవారై ఉండాలి. కనిష్ఠ వయోపరిమితి 18 ఏళ్లుగా ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగులకు 5, మాజీ సైనికులకు 3, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వారికి 5, దివ్యాంగులకు 10 ఏళ్ల సడలింపు వర్తిస్తుంది.
- తెలంగాణ, ఏపీ టెట్, లేదా సెంట్రల్ టెట్ (సీటెట్)లో క్వాలిఫై అయిఉండాలి.
- గతంలో ఏజెన్సీ పోస్టుల్లో 100 శాతం గిరిజనులకే కేటాయించగా, ఈ నిబంధనను తాజాగా తీసివేశారు. అంతా పోటీపడొచ్చు.
- ఎస్టీ రిజర్వేషన్ గతంలో 6 శాతం ఉండగా, పెంచిన 10 శాతాన్నే వర్తింపజేస్తారు.
- గతంలో లోకల్, ఓపెన్ కోటా రిజర్వేషన్ 80:20 పద్ధతిలో ఉండగా, తాజాగా 95:5 రేషియోను అమలుచేస్తారు.
- అభ్యర్థుల స్థానికతను నిర్ధారించేందుకు గతంలో 4-10 తరగతుల చదువును పరిగణనలోకి తీసుకోగా, తాజాగా 1-7 తరగతులను లెక్కలోకి తీసుకుంటారు.
- జీవో-3 ప్రకారం మహిళలకు సమాంతర రిజర్వేషన్లు అమలుచేస్తారు. మూడు పోస్టులుంటే ఒక పోస్టును మహిళతో భర్తీ చేస్తారు.
- 2023 డీఎస్సీకి 1.77 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు.
- అభ్యర్థులు దరఖాస్తు ఫీజుగా రూ.1000 చెల్లించాల్సి ఉంటుంది. ఎక్కువ ఉద్యోగాలకు దరఖాస్తు చేయదలిస్తే, ప్రతి ఉద్యోగం కోసం వెయ్యి రూపాయలు ఫీజుగా చెల్లించాలి.
- మార్చి 4 నుంచి ఏప్రిల్ 3 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఆన్‌లైన్ ఫీజు చెల్లింపు గడువు ఏప్రిల్ 2తోనే ముగుస్తుంది.
- టెట్‌లో మార్కులకు 20 శాతం, రాత పరీక్షలో వచ్చిన మార్కులకు 80 శాతం వెయిటేజ్ ఆధారంగా డీఎస్సీలో ర్యాంకును నిర్ధారిస్తారు.
- దూరవిద్యలో డిగ్రీలకు డిఈసీ, యూజీసీ గుర్తింపు పొందాలి.
- రాత పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. రాత పరీక్షలో మార్కుల ఆధారంగా 1:3 నిష్పత్తిలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు పిలుస్తారు. రిజర్వేషన్ వారీ రాంకుల ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.

తాజాగా గరిష్ఠ వయోపరిమితిని 46 ఏళ్లకు పెంచడం, 11,062 పోస్టు భర్తీ చేస్తుండటంతో దరఖాస్తుల సంఖ్య గతంలోకన్నా పెరిగి పోటీ అధికంగా ఉంటుంది. ప్రణాళికా యుతంగా ప్రిపేరయితేనే విజయం సాద్యమౌతుంది.

## ఉపాధ్యాయ ఖాళీల వివరాలు

| Sl. No. | District | School Assistant | Language Pandit | Physical Edn Teacher | Secondary Grade Teacher | Total (Col 3+4+5+6) | School Assistant (Special Educators) | Secondary Grade Teacher (Special Educators) | Total (Col 8+9) | Grand Total (Col 7+10) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 1 | Adilabad | 74 | 14 | 2 | 209 | 299 | 6 | 19 | 25 | 324 |
| 2 | Bhadradri Kothagudem | 129 | 10 | 1 | 268 | 408 | 8 | 31 | 39 | 447 |
| 3 | Hanumakonda | 73 | 5 | 7 | 81 | 166 | 4 | 17 | 21 | 187 |
| 4 | Hyderabad | 158 | 113 | 31 | 537 | 839 | 6 | 33 | 39 | 878 |
| 5 | Jagitial | 99 | 39 | 8 | 161 | 307 | 5 | 22 | 27 | 334 |
| 6 | Jangaon | 50 | 21 | 7 | 118 | 196 | 5 | 20 | 25 | 221 |
| 7 | Jayashanker | 41 | 20 | 7 | 152 | 220 | 4 | 13 | 17 | 237 |
| 8 | Jogulamba Gadwal | 35 | 28 | 8 | 80 | 151 | 4 | 17 | 21 | 172 |
| 9 | Kamareddy | 121 | 15 | 5 | 318 | 459 | 11 | 36 | 47 | 506 |
| 10 | Karimnagar | 86 | 18 | 7 | 114 | 225 | 5 | 15 | 20 | 245 |
| 11 | Khammam | 176 | 18 | 10 | 334 | 538 | 8 | 29 | 37 | 575 |
| 12 | Kumarambheem Asifabad | 62 | 25 | 2 | 234 | 323 | 3 | 15 | 18 | 341 |
| 13 | Mahabubabad | 71 | 19 | 2 | 264 | 356 | 5 | 20 | 25 | 381 |
| 14 | Mahabubnagar | 38 | 24 | 8 | 146 | 216 | 7 | 20 | 27 | 243 |
| 15 | Mancherial | 70 | 16 | 3 | 176 | 265 | 5 | 18 | 23 | 288 |
| 16 | Medak | 92 | 30 | 1 | 156 | 279 | 9 | 22 | 31 | 310 |
| 17 | Medchal Malkajgiri | 26 | 8 | 1 | 51 | 86 | 3 | 20 | 23 | 109 |
| 18 | Mulugu | 33 | 16 | 1 | 125 | 175 | 3 | 14 | 17 | 192 |
| 19 | Nagarkurnool | 70 | 18 | 2 | 141 | 231 | 13 | 41 | 54 | 285 |
| 20 | Nalgonda | 128 | 28 | 6 | 383 | 545 | 13 | 47 | 60 | 605 |
| 21 | Narayanpet | 73 | 23 | 1 | 161 | 258 | 5 | 16 | 21 | 279 |
| 22 | Nirmal | 70 | 4 | 4 | 236 | 314 | 5 | 23 | 28 | 342 |
| 23 | Nizamabad | 124 | 23 | 9 | 403 | 559 | 11 | 31 | 42 | 601 |
| 24 | Peddapalli | 49 | 5 | 1 | 21 | 76 | 5 | 12 | 17 | 93 |
| 25 | Rajanna Sircilla | 56 | 12 | 4 | 67 | 139 | 3 | 9 | 12 | 151 |
| 26 | Rangareddy | 61 | 30 | 6 | 226 | 323 | 10 | 46 | 56 | 379 |
| 27 | Sangareddy | 92 | 24 | 6 | 385 | 507 | 9 | 35 | 44 | 551 |
| 28 | Siddipet | 77 | 24 | 8 | 167 | 276 | 8 | 27 | 35 | 311 |
| 29 | Suryapet | 86 | 23 | 5 | 224 | 338 | 11 | 37 | 48 | 386 |
| 30 | Vikarabad | 102 | 23 | 5 | 195 | 325 | 6 | 28 | 34 | 359 |
| 31 | Wanaparthy | 57 | 9 | 6 | 56 | 128 | 5 | 19 | 24 | 152 |
| 32 | Warangal | 66 | 21 | 6 | 182 | 275 | 5 | 21 | 26 | 301 |
| 33 | Yadadri Bhuvanagiri | 84 | 21 | 2 | 137 | 244 | 10 | 23 | 33 | 277 |
| | Grand Total | 2629 | 727 | 182 | 6508 | 10046 | 220 | 796 | 1016 | 11062 |

**జిల్లాలవారీ ఉపాధ్యాయ ఖాళీల వివరాలు**

- ఆదిలాబాద్ జిల్లాలో పోస్టులు: 324
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోస్టులు: 447
- హనుమకొండ జిల్లాలో పోస్టులు: 187
- హైదరాబాద్ జిల్లాలో పోస్టులు: 878
- జగిత్యాల జిల్లాలో పోస్టులు: 334
- జనగాం జిల్లాలో పోస్టులు: 221
- భూపాలపల్లి జిల్లాలో పోస్టులు: 237
- గద్వాల జిల్లాలో పోస్టులు: 172
- కామారెడ్డి జిల్లాలో పోస్టులు: 506
- కరీంనగర్ జిల్లాలో పోస్టులు: 245
- ఖమ్మం జిల్లాలో పోస్టులు: 575
- ఆసిఫాబాద్ జిల్లాలో పోస్టులు: 341
- మహబూబాబాద్ జిల్లాలో పోస్టులు: 381
- మహబూబ్‌నగర్ జిల్లాలో పోస్టులు: 243
- మంచిర్యాల జిల్లాలో పోస్టులు: 288
- మెదక్ జిల్లాలో పోస్టులు: 310
- మేడ్చల్ జిల్లాలో పోస్టులు: 109
- ములుగు జిల్లాలో పోస్టులు: 192
- నాగర్‌కర్నూల్ జిల్లాలో పోస్టులు: 285
- నల్లగొండ జిల్లాలో పోస్టులు: 605
- నారాయణ్‌పేట్ జిల్లాలో పోస్టులు: 279
- నిర్మల్ జిల్లాలో పోస్టులు: 342
- నిజామాబాద్ జిల్లాలో పోస్టులు: 601
- పెద్దపల్లి జిల్లాలో పోస్టులు: 93
- సిరిసిల్ల జిల్లాలో పోస్టులు: 151
- రంగారెడ్డి జిల్లాలో పోస్టులు: 379
- సంగారెడ్డి జిల్లాలో పోస్టులు: 551
- సిద్దిపేట జిల్లాలో పోస్టులు: 311
- సూర్యాపేట జిల్లాలో పోస్టులు: 386
- వికారాబాద్ జిల్లాలో పోస్టులు: 359
- వనపర్తి జిల్లాలో పోస్టులు: 152
- వరంగల్ జిల్లాలో పోస్టులు: 301
- యాదాద్రి జిల్లాలో పోస్టులు: 277

**హెల్ప్‌డెస్క్**

డీఎస్సీకి దరఖాస్తు చేసేవారి సందేహాలు తీర్చేందుకు హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటుచేశారు. సాంకేతిక సహాయం కోసం విద్యార్థులు 91541 14982, 63099 98812 నంబర్లతోపాటు, ఈ-మెయిల్ helpdesk tsdsc2024@gmail.com ద్వారా సంప్రదించవచ్చు.

# ఎకానమి

## APPSC, TSPSC గ్రూప్-1, 2 JL, DL

# జాతీయాదాయాన్ని మొదటగా లెక్కించినదెవరు ?

**1. స్థూల దేశీయోత్పత్తి నుండి తరుగుదలను తీసివేస్తే వచ్చే విలువను ఏమంటారు?**
ఎ. నికర దేశీయోత్పత్తి
బి. స్థూల జాతీయోత్పత్తి
సి. నికర జాతీయోత్పత్తి
డి. ఉత్పత్తికారకాల దృష్ట్యా దేశీయోత్పత్తి.
జవాబు : ఎ

**2. బదిలీ చెల్లింపులకు ఉదాహరణ**
ఎ. సబ్సిడీలు, స్కాలర్‌షిప్‌లు
బి. వృద్ధాప్యపు పెన్షన్లు, నిరుద్యోగభృతి
సి. విరాళాలు, శరణార్థులకిచ్చే పరిహారం, ప్రభుత్వ ఋణాలపై వడ్డీ
డి. పైవన్నీ సరైనవే జవాబు : డి

**3. ఒక వ్యక్తి తన ఆదాయం నుండి ప్రభుత్వానికి చెల్లించవలసిన ప్రత్యక్ష పన్నులను మినహాయించగా మిగిలే వృష్టి ఆదాయాన్ని ఏమంటారు?**
ఎ. వాస్తవిక తలసరి ఆదాయం
బి. తలసరి ఆదాయం
సి. వ్యయార్హ ఆదాయం
డి. ఉత్పత్తికారకాల దృష్ట్యా జాతీయోత్పత్తి
జవాబు : సి

**4. జాతీయాదాయ వృద్ధిరేటు నుండి జనాభా వృద్ధిరేటును తీసివేస్తే ఏమి పొందగలం?**
ఎ. తలసరి ఆదాయ వృద్ధిరేటు
బి. నికర జాతీయాదాయ వృద్ధిరేటు
సి. వాస్తవిక ఆదాయ వృద్ధిరేటు
డి. వ్యయార్హ ఆదాయ వృద్ధిరేటు జవాబు : ఎ

**5. స్వాతంత్ర్యానంతరం మనదేశంలో జాతీయాదాయాన్ని అంచనా వేస్తున్న సంస్థ ఏది?**
ఎ. నీతి ఆయోగ్ బి. కేంద్ర గణాంక సంస్థ
సి. విత్త సంఘం
డి. ప్రణాళికా సంఘం జవాబు : బి

**6. ఈ క్రింది వానిలో జాతీయాదాయాన్ని రాబట్టడానికి కావలసిన అంశాలు ఏవి?**
ఎ. బదిలీ చెల్లింపులను కలపడంబి. సృష్టించబడిన అన్ని ఆదాయాలను కలపడం
సి. ఉత్పత్తికారకాలకు చేసే అన్ని చెల్లింపులు
డి. ఉత్పత్తిచేసిన అన్ని వస్తుసేవల విలువలనుకలపడం
1. బి,సి మరియు డి 2. ఎ,బి మరియు
సి. 3. ఎ,బి & డి 4. ఎ,బి,సి & డి
జవాబు : 1

**7. 1949లో భారత ప్రభుత్వంచే స్థాపించబడిన జాతీయాదాయ కమిటీలోని సభ్యులు కింది వారిలో?**
ఎ. బి.ఆర్. అంబేద్కర్
బి. పిసి మహాలనోబిస్ సి. డి.ఆర్. గాడ్గిల్
డి. వి.కె.ఆర్.వి. రావు
1. ఎ,బి మరియు డి 2. బి,సి మరియు డి
3. ఎ,బి మరియు సి 4. ఎ,సి , డి
జవాబు : 2

**8. జాతీయాదాయం యొక్క కొలమానంలో చేర్చబడని అంశాలు కింది వానిలో గుర్తించుము.**
ఎ. గృహిణుల సేవలు బి. నల్లధనం
సి. బదిలీ చెల్లింపులు డి. పైవన్నీ
జవాబు : డి

**9. యూజర్ కాస్ట్ అని దేనిని పిలుస్తారు?**
ఎ. మూలధన తరుగుదల బి. జిఎన్‌పి
సి. జిడిపి డి. ఇన్వెంటరీలు
జవాబు : ఎ

**10. ఉత్పత్తికారకాలకు చెల్లించే ప్రతిఫలాలను (బాటకం, వేతనం, వడ్డీ, లాభం) కలుపగా వచ్చే ఆదాయాన్ని ఏమంటారు?**
ఎ. వృష్టి ఆదాయం బి. వ్యయార్హ ఆదాయం
సి. నిజ తలసరి ఆదాయం
డి. ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా జాతీయాదాయం
జవాబు : డి

**11. ఒక సంవత్సర కాలంలో ఒక దేశంలోనికి పౌరులకు లభించే ఆదాయాన్ని ఏమంటారు?**
ఎ. సమిష్టి ఆదాయం బి. బదిలీ చెల్లింపులు
సి. వృష్టి ఆదాయం డి. వ్యయార్ల ఆదాయం
జవాబు : సి

**12. క్రింది వానిలో సరికాని వ్యాఖ్యలను గుర్తించుము**
ఎ. ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొని ఇతర వస్తువుల ఉత్పత్తికి ఉపయోగపడే వస్తువులను మాధ్యమిక లేదా మధ్యంతర వస్తువులు అంటారు.
బి. సంపద 'నిల్వ' భావనకు చెందినది, జాతీయాదాయం ప్రవాహ భావనకు చెందినది
సి. స్థూల జాతీయోత్పత్తి నుండి మూలధన తరుగుదలను తీసివేయగా వచ్చేదే నికర జాతీయోత్పత్తి.
డి. 'నిల్వ' అనేది నియమిత కాలానికి చెందిన భావన కాగా, ప్రవాహం అనే భావన దీర్ఘకాలానికి చెందిన భావన.
జవాబు : డి




**13. ఈ క్రింది వాటిని సరైన క్రమంలో జతపరుచుము**
ఎ. భూమి I. వేతనం
బి. శ్రమ II. భాటకం
సి. మూలధనం III. లాభం
డి. వ్యవస్థాపన IIII. వడ్డీ
సరైన సమాధానాన్ని గుర్తించుము
1. ఎ-IIII,బి-II,సి-I,డి-III 2.ఎ-II,బి-I,సి-IIII,డి-III
3. ఎ-III,బి-I,సి-IIII,డి-II
4. ఎ-IIII,బి-III,సి-I,డి-II జవాబు : 2

**14. వ్యయార్హ ఆదాయం అనగా**
ఎ. వృష్టి ఆదాయం - వృష్టి పన్నులు
బి. వినియోగం మరియు పొదుపు
సి. వృష్టి పన్నులు - వృష్టి ఆదాయం
డి. ఎ మరియు బి జవాబు : డి

**15. జాతీయాదాయాన్ని దేశ జనాభాతో భాగిస్తే వచ్చేది**
ఎ. తలసరి పొదుపు బి. తలసరి వినియోగం
సి. తలసరి ఆదాయం డి. నిజ తలసరి ఆదాయం
జవాబు : సి

**16. భారతదేశంలో మొదటిసారిగా జాతీయాదాయాన్ని లెక్కించిన వారు**
ఎ. డి.ఆర్. గాడ్గిల్ బి. దాదాబాయ్ నౌరోజి
సి. వి.కె.ఆర్.వి. రావు డి. పిసి మహాలనోబిస్
జవాబు : బి

**17. 1868 నుండి 1899 వరకు జాతీయాదాయ లెక్కింపులో ఏ రంగాన్ని పరిగణనలో తీసుకోలేదు?**
ఎ. వ్యవసాయ రంగం బి. పారిశ్రామిక రంగం
సి. రవాణా, సామాజిక రంగం డి. సేవారంగం
జవాబు : డి

**18. పావర్టీ & అన్ బ్రిటీష్ రూల్ ఇన్ ఇండియా గ్రంథ రచయిత ఎవరు?**
ఎ. వి.కె.ఆర్.వి. రావు బి. పి.సి. మహాలనోబిస్
సి. దాదాబాయి నౌరోజి డి. డి.ఆర్. గాడ్గిల్
జవాబు : సి

**19. జాతీయాదాయంలోని భాగాలు ఏవి?**
ఎ. వినియోగం
బి. స్థూల దేశీయ పెట్టుబడి, నికర విదేశీ ఆదాయం
సి. ప్రభుత్వ వ్యయం డి. పైవన్నీ
జవాబు : డి

**20. ఒక దేశంలో సహజవనరులు సమృద్ధిగా ఉంటే**
ఎ. ఉత్పత్తి పెరుగుతుంది
బి. ఉత్పత్తి పెరిగి, ఆదాయం వృద్ధి చెందుతుంది
సి. పారిశ్రామిక రంగం వృద్ధి చెందుతుంది
డి. వ్యవసాయరంగం వృద్ధి చెందుతుంది.
జవాబు బి

**21. ఒకదేశ జాతీయోత్పత్తి ఏ అంశాలపై ఆధార పడుతుంది?**
ఎ. సహజ వనరుల లభ్యత
బి. ఉత్పత్తికారకాల లభ్యత, నాణ్యత
సి. సాంకేతిక విజ్ఞాన స్థాయి, రాజకీయ నిర్ణయాలు, స్థిరత్వం డి. పైవన్నీ
జవాబు : డి

**22. యంత్రాలు, యంత్రపరికరాలు, భవనాలు అనేవి**
ఎ. మూలధన వస్తువులు
బి. వినియోగ వస్తువులు
సి. మాధ్యమిక వస్తువులు డి. పైవన్నీ
జవాబు : ఎ

**23. ఈ క్రింది వానిలో జాతీయాదాయం అధికంగా గల దేశం?** (జవాబు : డి)
ఎ. భారతదేశం బి. ఫ్రాన్స్
సి. చైనా డి. అమెరికా

**24. వినియోగదారులు భౌతిక లేదా మానవ పరిసరాల నుండి పొందే సేవల సముదాయమే జాతీయాదాయం అని నిర్వచించినవారు?** జవాబు : బి
ఎ. మార్షల్ బి. ఫిషర్
సి. పిగూ డి. సైమన్ కుజ్నెట్స్

**25. జాతీయాదాయ అంచనాల ద్వారా క్రింది ప్రయోజనం చేకూరుతుంది.**
ఎ. సహజవనరుల వినియోగ స్థాయిని తెలుసుకోవచ్చు.
బి. దేశ ఆర్థిక విధానాల రూపకల్పనకు, ప్రణాళికల తయారీకి
సి. ప్రజల జీవన ప్రమాణ స్థాయినితెలుసుకోవడానికి
డి. పైవన్నీ జవాబు : డి

**26. ఒకదేశ ఉత్పాదక వ్యవస్థ నుండి అంతిమ వినియోగదారులకు ఒక సంవత్సర కాలంలో ప్రవహించే వస్తుసేవల నికర ఉత్పత్తినే జాతీయాదాయం అని నిర్వచించిన వారు?**
ఎ. మార్షల్ బి. జె.ఎమ్. కీన్స్
సి. సైమన్ కుజ్నెట్స్ డి. ఎ.సి. పిగూ
జవాబు : సి

**27. మానవుని కోరికలను ప్రత్యక్షంగా తీర్చే వస్తుసేవలపై చేసే వ్యయాన్ని ఏమంటారు?**
ఎ. పెట్టుబడి బి. ప్రభుత్వ వ్యయం
సి. ఉత్పాదక వ్యయం డి. వినియోగం
జవాబు : డి

**28. కింది వానిలో ఏది ఉత్పత్తి కారకం కాదు?**
ఎ. భూమి బి. శ్రమ
సి. రాజధాని డి. భాటకం
జవాబు : డి

**29. భారతదేశ స్థూలదేశీయోత్పత్తిని (జిడిపి) గణించదానికి ఆధార సంవత్సరం ఏది?**
ఎ. 2010-11 బి. 2011-12
సి. 2004-05 డి. 2005-06
జవాబు : బి

**30. భారత ఆర్థిక వ్యవస్థకు 53.66%తో అధిక ఆదాయాన్ని అందించే రంగం కింది వానిలో**
ఎ. ప్రాథమిక రంగం బి. ద్వితీయ రంగం
సి. తృతీయ రంగం డి. సామాజిక రంగం
జవాబు : సి

**31. నామమాత్ర స్థూలదేశీయోత్పత్తి (జిడిపి)కి కిందివానిలో ఏ ప్రకటన సరైనది?**
ఎ. నామమాత్రపు జిడిపి బేస్ ధరల ఆధారంగా లెక్కించబడుతుంది.
బి. నామమాత్రపు జిడిపి ప్రస్తుత ధరల ఆధారంగా లెక్కించబడుతుంది.
సి. వాస్తవ జిడిపితో పోల్చినపుడు నామమాత్రపు జిడిపి విలువ ఆర్థిక వ్యవస్థ ఖచ్చితమైన వృద్ధిరేటును సూచిస్తుంది.
1. ఎ మరియు సి సరైనవి 2. బి మాత్రమే
3. ఎ మరియు బి 4. సి మాత్రమే
జవాబు : 2

**32. ప్రణాళికలు ప్రారంభించిన నుండి మొదటి 30 సంవత్సరాలలో ఆర్థిక వృద్ధిరేటు సగటు 3.5% మాత్రమే. ఈ వృద్ధిరేటును హిందూ వృద్ధిరేటుతో పోల్చినవారు ఈ క్రింది వారిలో**
ఎ. పి.సి. మహాలనోబిస్ బి.ఫిషర్
సి. సైమన్ కుజ్నెట్స్ డి. రాజ్‌కృష్ణ
జవాబు : డి

**33. ఒక నిర్ణీతకాలంలో వస్తుసేవల విలువను రెండుసార్లు లెక్కకట్టకుండా కేవలం అంతిమ వస్తుసేవల విలువను అంచనా వేస్తే జాతీయాదాయం వస్తుందని చెప్పినది?**
ఎ. భారత ప్రణాళికా సంఘం
బి. భారత జాతీయాదాయ కమిటి
సి. కేంద్ర గణాంక సంస్థ
డి. ఆర్థిక సంఘం
జవాబు : బి

(మిగతా 11వ పేజీలో..)



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

సూర్య


APPSC Recent Question Paper, Group-II

# GENERAL STUDIES

(గత వారం తరువాయి...)

ఇండియన్ సొసైటి

**61. బాల్య వివాహాలను నిర్మూలించడానికి అలీవా వంటి ప్రత్యేకమైన డేటా ఆధారిత విధానాన్ని ఎవరు అవలంబిస్తున్నారు?**

1. మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గడ్‌జిల్లా
2. మహారాష్ట్రలోని వార్ధా జిల్లా
3. ఒడిసాలోని నయాగర్ జిల్లా
4. తెలంగాణలోని వరంగల్ జిల్లా

**62. జొరాస్ట్రియన్లు ఆచారంలో చనిపోయినవారి మృతదేహాలు కుళ్లిపోవటానికి వాటిని సహజ మూలకాలు మరియు రాబందులు వంటి స్కావెంజర్ జంతువులకు బహిర్గతం చేయడం కోసం ఉపయోగించే వృత్తాకార నిర్మాణాన్ని ఏమని పిలుస్తారు?**

1. దఖ్మా　2. అపరిగ్రహా
3. సల్లేఖనా　4. పెన్నాయ్

**63. 'డికు అంది' అంటే**

1. కోయ మరియు సవర తెగలలో వినిమయం ద్వారా జరిగే వివాహం
2. నాగ తెగలలో అపహరణ ద్వారా జరిగే వివాహం
3. కుకీ తెగలో పరిశీలన (ప్రొబెషన్) ద్వారా జరిగే వివాహం
4. హో తెగలలో సంప్రదింపుల ద్వారా జరిగే వివాహం

**64. బాలల మరియు కౌమార లేబర్ (నిషేధం మరియు నియంత్రణ) చట్టం 1986 (దీనిని 2016లో సవరించారు) సమర్ధవంతంగా అమలు చేయడం కోసం భారత ప్రభుత్వం ఏ ఆన్‌లైన్ పోర్టల్‌ను అభివృద్ధి చేసింది?**

1. స్పార్క్　2. శ్రీజన్
3. యుక్తి　4. పెన్సిల్

**65. ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి.**

1. డబ్ల్యు.పి. స్కాట్ విడాకులను వివాహ సంబంధాన్ని రద్దు చేయడానికి, మరియు ప్రతి భాగస్వామికి పునర్వివాహం చేసుకునే హక్కును అనుమతించే సంస్థాగత ఏర్పాటు అని నిర్వచించాడు.
2. భారతదేశంలో వివాహ రద్దుకు సంబంధించి 1869లో రూపొందించబడిన మొదటి చట్టం మరియు పార్సీ వివాహాలు మరియు విడాకుల చట్టం
3. ఏ భర్త అయినా భాద్యతారహితంగా ఇంటి నుండి వెళ్లిపోవడాన్ని కుటుంబాన్ని తన కోసం వదిలేయడాన్ని ద పూర్ మెన్స్ డివోర్స్ అని అంటారు.

పైన ఇచ్చిన ప్రకటనలలో ఏవి సరైనవి?

1. 1 మరియు 2 మాత్రమే
2. 2 మరియు 3 మాత్రమే
3. 1 మరియు 3 మాత్రమే　4. పైవన్నీ

**66. రవీంద్ర మరియు సీమ భార్యాభర్తలు. కృష్ణ మరియు మాధవిలు రవీంద్ర-సీమల పిల్లలు. మాధవి హరీష్‌ను వివాహం చేసుకుంది. మరియు జ్యోతి మాధవి-హరీష్‌ల కుమార్తె. అప్పుడు ఏకరక్త బంధుత్వం ఎవరిమధ్య ఉంటుంది?**

1. రవీంద్ర మరియు సీమ
2. మాధవి మరియు హరీష్
3. కృష్ణ మరియు జ్యోతి
4. కృష్ణ మరియు హరీష్

**67. సచార్ కమిటీ సిఫార్సుల ప్రకారం ఈ క్రింది ఏ ముస్లీం సమూహానికి హిందూ ఓబిసిల మాదిరిగా అదనపు శ్రద్ధ అవసరం ఉంది?**

1. అజ్లాఫ్　2. అర్జల్
3. అష్రాఫ్　4. షేక్ మరియు సయ్యద్

**68. మాన్యువల్ స్కావెంజర్ల ఉపాధి నిషేధం మరియు వారి పునరావాస చట్టం 2013 ప్రకారం, ఈ క్రింది వాటిలో ఏ రోబోట్‌ను ఉపయోగించి భారతదేశ మాన్యువల్ స్కావెంజింగ్ ఉపాధిని నిషేదించవచ్చు?**

1. కెంపా　2. వ్యోమిత్ర
3. బండికూట్　4. మానవ్‌సుధ్

**69. ఈ క్రింది వాటిలో ఏ కేసులో భారత సుప్రీంకోర్టు తీర్పు షెడ్యూల్స్ కులం మరియు షెడ్యూల్డ్ తెగ (అట్రాసిటీల నిరోధక) చట్టం, 1989లోని కఠినమైన నిబంధనలను పలుచన చేసిందని ఆరోపించబడినది?**

1. కె.సి. వసంత్ కుమార్ మరియు ఇతరులు మరియు స్టేట్ ఆఫ్ కర్ణాటక మధ్య
2. శ్రీష్ కుమార్ చౌదరి మరియు స్టేట్ ఆఫ్ త్రిపుర మధ్య
3 ఓం ప్రకాష్ మహాజన్ మరియు స్టేట్ ఆఫ్ మధ్యప్రదేశ్ మధ్య
4. సుభాష్ కాశీనాథ్ మహాజన్ మరియు స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర మధ్య

**70. హిందూ మతం నుండి తమ మతాన్ని ఇస్లాం మరియు క్రైస్తవ మతంలోకి మార్చుకున్న ప్రజలను తిరిగి హిందూ మతంలోకి తీసుకురావడానికి సుద్ధి ఉద్యమాన్ని ఎవరు ప్రారంభించారు?**

1. బ్రహ్మసమాజం　2. సత్యశోధక్ సమాజం
3. రామకృష్ణ మిషన్　4. ఆర్యసమాజం

**71. 2వ అక్టోబర్, 2023న దివ్యాంగుల కోసం ప్రారంభించబడిన భారతదేశపు మొట్టమొదటి అత్యాధునిక క్రీడా శిక్షణా కేంద్రం 'ది అటల్ బిహారీ వాజ్‌పేయి ట్రైనింగ్ సెంటర్ ఫర్ డిజేబిలిటీ స్పోర్ట్స్' ఎక్కడ నిర్మించబడినది?**




1. రాజ్‌కోట్, గుజరాత్ 2. గ్వాలియర్, మధ్యప్రదేశ్
3. అహ్మదాబాద్, గుజరాత్
4. ప్రయాగ్‌రాజ్, ఉత్తరప్రదేశ్

**72. భారతదేశంలోని గిరిజన వర్గాల సామాజిక - ఆర్థిక ఆరోగ్యం మరియు విద్యా స్థితిగతులపై ఉన్నత స్థాయి కమిటీని 2013లో ప్రధానమంత్రి కార్యాలయం ఎవరి అధ్యక్షతన ఏర్పాటు చేసింది?**

1. డాక్టర్ జోసెఫ్ బారా
2. డాక్టర్ కమల్ కె. మిశ్రా
3. డాక్టర్ హృషికేష్ పాండా
4. ప్రొ. వర్జీనియస్ క్సాక్సా

**73. మహిళలు సాధించిన ప్రగతి స్థాయిని బట్టి నేను సమాజ ప్రగతిని కొలుస్తాను అని ఎవరు పేర్కొన్నారు?**

1. డాక్టర్ వినా మంజుదూర్
2. పండిత రమాబాయి　3. మహాత్మాగాంధీ
4. డా. బి.ఆర్. అంబేద్కర్

**74. ట్రిపుల్ తలాక్‌పై 2017లో సంచలనాత్మకమైన తీర్పు తర్వాత, ముస్లీం సమాజంలో అనుసరించే ఏ విడాకుల పద్ధతి గురించి ఇటీవల భారతదేశంలోని అత్యున్నత న్యాయస్థానంలో సవాలు చేయబడింది?**

1. తలాక్-ఇ-హసన్
2. తలాక్-ఇ-తఫ్వీజ్　3. తలాక్-ఇ-అహ్సన్
4. లియన్

**75. దేశవ్యాప్తంగా మానవ అక్రమ రవాణాతో సహా ముఖ్యమైన నేరాల గురించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించడానికి మరియు వివిధ రాష్ట్రాల మధ్య సమన్వయం చేయడానికి కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ చే ప్రారంభించబడిన ఐటి సాధనం ఏది?**

1. ఇన్వెస్టిగేషన్ ట్రాకింగ్ సిస్టం ఫర్ సెక్సువల్ అఫెన్సెస్ (ఐటిఎస్ఎస్ఓ)
2. నేషనల్ డేటాబేస్ ఆఫ్ సెక్సువల్ అఫెండర్స్ (ఎన్‌డిఎస్ఓ)
3. క్రైమ్ మల్టీ ఏజెన్సీ సెంటర్
4. స్పెషల్ యూనిట్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్

**76. ఆధునికీకరణకు లోనవుతున్న బహువచన సమాజంలో తన గుర్తింపును కొనసాగించడానికి ఒక సంఘం యొక్క రాజకీయ దృఢత్వమే కమ్యూనలిజం అని ఎవరు నిర్వచించారు?**

1. ప్రొ. రామ్ అహుజా　2. బిపిన్ చంద్ర
3. మజుందార్ మరియు మదన్
4. రాబర్ట్ మెల్సన్ మరియు హెూవార్డ్ వోల్ప్

**77. భారత ప్రభుత్వం రూపొందించిన వరకట్న నిషేధ చట్టం 1961 ఎప్పటినుండి అమలులోకి వచ్చింది?**

1. మే 20, 1961　2. జూన్ 1, 1961
3. జూన్ 20, 1961　4. జులై 1, 1961

**78. ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి.**

1. 15వ లోక్‌సభలో ఎన్నికైన మహిళా సభ్యుల శాతం మొదటిసారిగా మొత్తం లోక్‌సభ సభ్యుల బలంలో 10% దాటింది.
2. 17వ లోక్‌సభలో ఎన్నుకోబడిన మహిళా సభ్యుల ప్రాతినిధ్యం గతంలో కంటే ఎక్కువ శాతం ఉంది మరియు భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇది అత్యధికంగా ఉంది.
3. 2019 సార్వత్రిక ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ మొత్తం బలంలో ఎన్నికైన మహిళా సభ్యులు 11.74% ఉన్నారు.
4. మహిళా రిజర్వేషన్ బిల్లు 2023 సెప్టెంబరు 28, 2023న రాష్ట్రపతి ఆమోదం పొందింది.

పైన ఇచ్చిన స్టేట్‌మెంట్‌లలో ఏవి సరైనవి?

1. 1,2 , 3 మాత్రమే　2. 1,3,4 మాత్రమే
3. 1,2 , 4 మాత్రమే　4. 2,3,4 మాత్రమే

**79. భాషా ప్రాంతీయతపై ఆసక్తి ఉన్న సమూహాల ఒత్తిడితో, భారత రాజ్యాంగ సభ అధ్యక్షులు, ఆంధ్ర, కర్ణాటక, కేరళ మరియు మహారాష్ట్ర రాష్ట్రాల ఏర్పాటుపై నివేదిక ఇవ్వడానికి లింగ్విస్టిక్ ప్రావిన్సెస్ కమిషన్‌ను నియమించారు. ఈ కమిషన్‌ను ఏ సంవత్సరంలో నియమించారు? మరియు దానికి ఎవరు అధ్యక్షత వహించారు?**

1. 1948 జస్టిస్ ఫజల్ అలీ
2. 1949 పట్టాభి సీతారామయ్య
3. 1950, సర్దార్ వల్లభాయ్ పటేల్
4. 1948 జస్టిస్ ఎస్.కె. ధార్

**80. అస్సాం ఉద్యమం గురించి ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి?**

1. ఆల్ అస్సాం స్టూడెంట్స్ యూనియన్ నేతృత్వంలో అస్సాం ఉద్యమం 1983 సంవత్సరంలో ప్రారంభమైనది.
2. అస్సాం ఉద్యమం యొక్క లక్ష్యం వలన ప్రజలను గుర్తించడం మరియు అస్సాంలోని బంగ్లాదేశ్ వలసదారులకు రాజ్యాంగ, శాసన మరియు పరిపాలనాపరమైన రక్షణలను అందించడం.
3. భారత ప్రభుత్వం ఉద్యమ నేతలతో ఒక అవగాహనకు వచ్చిన తర్వాత, అస్సాం అకార్డ్‌గా ప్రసిద్ధి చెందిన అధికారిక అవగాహన ఒప్పందం కుదురుకున్న తర్వాత అస్సాం ఉద్యమం అధికారికంగా 15 ఆగష్టు 1989న ముగిసింది.

పైన ఇచ్చిన ప్రకటనలలో ఏది/ఏవి సరైనవి?

1. 1 , 2 మాత్రమే　2. 2 , 3 మాత్రమే
3. 3 మాత్రమే　4. పైవేవీ కావు

**81. పి.ఎం. కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకం గురించి ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి.**

1. కోవిడ్-19 మహమ్మారి కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల కోసం మార్చ్ 11, 2020న భారత ప్రధానమంత్రి పి.ఎం. కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకాన్ని ప్రారంభించారు.
2. పిఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకం ద్వారా పిల్లల సమగ్ర సంరక్షణ మరియు రక్షణను నిరంతరాయంగా అందించటమే కాకుండా, విద్య, ఆరోగ్యం 14 సంవత్సరాల వయస్సు నుండి నెలవారీ స్టైఫండ్‌ని మరియు 18 సంవత్సరాలు నిండిన బిడ్డకు ఏకమొత్తంలో రూ.10లక్షలు అందుతుంది.
3. కోవిడ్-19 మహమ్మారి కారణంగా వారి చట్టపరమైన సంరక్షకుడు, దత్తత తీసుకున్న తల్లిదండ్రులు లేదా ఒంటరిగా దత్తత తీసుకున్న తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు కూడా ఈ పథకం కింద ప్రయోజనాలకు అర్హులు.

పైన ఇచ్చిన ప్రకటనలలో ఏవి సరికానివి?

1. 1 , 2 మాత్రమే　2. 1 , 3 మాత్రమే
3. 2 మరియు 3 మాత్రమే　4. పైవేవీ కావు

**82. బలమైన వ్యక్తిగత అనుబంధాల ఉనికి మరియు మరణం అనే వాస్తవం, మానవుని గణనకు అత్యంత కలత కలిగించే మరియు అస్తవ్యస్తంగా ఉన్న మానవ సంఘటనలు, బహుశా మత విశ్వాసానికి ప్రధాన వనరులు అని ఎవరు పేర్కొన్నారు?**

1. టాల్కాట్ పార్సన్స్
2. ఎమిల్ దర్కీమ్　3. బ్రోనిస్లావ్ మాలినోవ్స్కీ
4. సిమోన్ డి బ్యూవోయిర్

**83. ఏదైనా పరీక్షలో అర్హత మార్కుల సడలింపు (లేదా) మూల్యాంకన ప్రమాణాన్ని తగ్గించడం మరియు కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వ సేవలకు ప్రమోషన్ల విషయంలో రిజర్వేషన్ కోసం ఎస్సీ మరియు ఎస్టీలకు అనుకూలంగా నిబంధనలను రూపొందించడానికి క్రింది ఏ రాజ్యాంగ సవరణ హక్కును అందిస్తుంది?**

1. 80వ రాజ్యాంగ సవరణ
2. 82వ రాజ్యాంగ సవరణ
3. 89వ రాజ్యాంగ సవరణ
4. 93వ రాజ్యాంగ సవరణ

**84. దివ్యాంగ జనులకు (పిడబ్ల్యుడిలు) ప్రయోజనం చేకూర్చేలా, సంబంధించిన రంగంలో సహకారం కోసం అవగాహన ఒప్పందం పత్రం (ఎంఓయు)పై సంతకం చేయడానికి భారతకేంద్ర మంత్రివర్గం ఆమోదించిన దేశాన్ని గుర్తించండి?**

1. దక్షిణాఫ్రికా　2. జర్మనీ
3. జపాన్　4. బ్రెజిల్

**85. ఈ క్రింది వాటిలో కేరళలోని నంబూతిరి మరియు నాయర్‌ల మధ్య మాతృస్వామ్య చట్టాల ప్రకారం పరస్పరం అంగీకరించబడిన మరియు అనధికారిక సంబంధం ఏది?**

1. సంబంధం　2. పాకులం పతిరవుం
3. ప్రాంచియెట్టన్　4. ఉదకపూర్వం

**86. ఇటీవల కాలంలో ఢిల్లీ హైకోర్టు హిందూ వివాహ చట్టం యొక్క రాజ్యాంగ చెల్లుబాటును సమర్థించింది. హిందూ వివాహ చట్టంలోని నిబంధన ప్రకారం తల్లి దండ్రుల వైపు నుండి పూర్వీకుల ద్వారా ఒకరికొకరు సంబంధం ఉన్న వ్యక్తుల మధ్య వారి ఆచారాలు అనుమతిస్తే తప్ప వివాహాన్ని నిషేధిస్తుంది. హిందూ వివాహ చట్టంలోని ఏ సెక్షన్‌లో ఈ నిబంధన ప్రస్తావించబడినది?**

1. సెక్షన్ 4(ఎ)　2. సెక్షన్ 5(వి)
3. సెక్షన్ 12(1) (ఎ)　4. సెక్షన్ 13(2)

**87. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (యస్‌డిజిలు) కింద పిల్లల రక్షణ, సంతోషకరమైన బాల్యం మరియు అభివృద్ధి లక్ష్యాలను సాధించడం లక్ష్యంగా పెట్టుకున్న కేంద్ర ప్రాయోజిత పథకం**

1. మిషన్ లాలనా　2. మిషన్ బాల విహార్
3. మిషన్ బాలసమృధి　4. మిషన్ వాత్సల్య

APPSC Recent Question Paper, Group-II

# GENERAL STUDIES

**88. పురాతన కాలంలో భర్తలో సంతానలేమి సమస్య లేదా భర్త చనిపోయి ఉంటే అటువంటి వివాహిత స్త్రీలు మరియు వితంతువులు, సంతానం పొందాలనే ఏకైక ఉద్దేశ్యంతో నియమించబడిన పురుషుడితో సహ జీవనం చేయడానికి అనుమతించే ఆచారం ఏది?**

1. ఆపస్తంబ 2. సికట నివావారి
3. ప్రతిజ్ఞ 4. నియోగ

**89. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 164(1) ప్రకారం, షెడ్యూల్డ్ కులాలు మరియు వెనుకబడిన తరగతులకు అదనంగా బాధ్యత వహించే గిరిజన సంక్షేమ శాఖ మంత్రి కింది ఏ రాష్ట్రానికి తప్పనిసరి?**

1. మధ్యప్రదేశ్ 2. పంజాబ్
3. ఉత్తరప్రదేశ్ 4. జార్ఖండ్
5. ఒడిశా

1. 1,2 మరియు 4 మాత్రమే
2. 2,3 మరియు 4 మాత్రమే
3. 1,4 మరియు 5 మాత్రమే
4. 2,3 మరియు 5 మాత్రమే

**90. భక్తి లింగ వివక్షకు గురికాకూడదు అని శబరిమల కేసులో సుప్రీం కోర్టు తన తీర్పులో వ్యాఖ్యానించి అన్ని వయస్సులు గల మహిళలను శబరిమల ఆలయంలోకి అనుమతించింది. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత శబరిమల ఆలయంలోకి మొదటగా ప్రవేశించిన మధ్య వయస్కులైన స్త్రీలు ఎవరు?**

1. బిందు అమ్మిని మరియు జ్యోతి నాయర్
2. కనకదుర్గ మరియు అధిశ్రీ
3. బిందు అమ్మిని మరియు కనకదుర్గ
4. కనకదుర్గ మరియు ఐశ్వర్య మెల్టన్

కరంట్ ఎఫైర్స్

**91. 9వ ఆసియా శీతాకాలపు క్రీడలకు సంబంధించి ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి.**

1. 9వ ఆసియా శీతాకాలపు క్రీడలు 2025 చైనాలోని బీజింగ్‌లో నిర్వహించబడుతాయి.
2. 9వ ఆసియా శీతాకాలపు క్రీడల 2025 యొక్క అధికారిక నినాదం డ్రీమ్ ఆఫ్ వింటర్, లవ్ అమాంగ్ ఆసియా
3. 9వ ఆసియా శీతాకాలపు క్రీడల 2025 యొక్క రెండు టైగర్ మస్కట్‌ల పేర్లు యింగ్యింగ్ మరియు నిని.
4. జనవరి 11, 2024న 9వ ఆసియా శీతాకాలపు క్రీడల 2025 చిహ్నం బ్రేక్ త్రూ అధికారికంగా ప్రకటించబడినది.

పైన ఇచ్చిన ప్రకటనలలో ఏవి సరైనవి?

1. 1 మరియు 2 మాత్రమే
2. 2 మరియు 3 మాత్రమే
3. 1 మరియు 4 మాత్రమే
4. 2 మరియు 4 మాత్రమే

**92. 2024లో ప్రపంచ ఆరోగ్య సంస్థ మలేరియా రహిత ధ్రువీకరణ పత్రాన్ని ఏ దేశం సాధించింది?**

1. మొరాకో 2. కాబో వెర్డే
3. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ 4. మారిషస్

**93. ఈ క్రింది ప్రముఖ వ్యక్తులలో ఎవరికి కళారంగంలో వారి కృషికి మరియు విజయాలకు పద్మశ్రీ అవార్డు 2024ను ప్రదానం చేసారు?**

1. ద్రోణ భుయాన్ 2. గులాం నబీదార్
3. రాజారామ్ జైన్ 4. దాసరి కొండప్ప
5. దుఖు మాఝీ

1. 1,2, 4 మాత్రమే 2. 1,3, 4 మాత్రమే
3. 2, 4 ,5 మాత్రమే 4. పైవన్నీ

**94. ఇంటర్‌పోల్ ప్రకారం, సైబర్ మోసాలకు బాధితులను బలవంతం చేయడానికి పాల్పడిన మానవ అక్రమ రవాణాకు సంబంధించి భారతదేశంలో మొదటి కేసు ఏ రాష్ట్ర పోలీసులు నమోదు చేసారు?**

1. మహారాష్ట్ర 2. ఉత్తరప్రదేశ్
3. తెలంగాణ 4. బీహార్

**95. అర్జున అవార్డు 2023కి సంబంధించి కింది జాబితా 1ని జాబితా 2తో సరిపోల్చండి.**

| జాబితా-1 (పేరు) | జాబితా-2 (క్రీడలు క్రమశిక్షణ) |
|---|---|
| ఎ. రీతు నేగి | 1. గోల్ఫ్ |
| బి. శీతల్ దేవి | 2. కబడ్డీ |
| సి. నౌరెమ్ రోషిబినా దేవి | 3. స్క్వాష్ |
| డి. దీక్షా దాగర్ | 4. పారా ఆర్చరీ |
| ఇ. హరీందర్ పాల్ సింగ్ సింధు | 5. ఉషు |

సమాధానాలు -

1. ఎ-3, బి-4, సి-5, డి-1, ఇ-2
2. ఎ-2, బి-5, సి-4, డి-1, ఇ-3
3. ఎ-2, బి-4, సి-5, డి-3, ఇ-1
4. ఎ-2, బి-4, సి-5, డి-1, ఇ-3

**96. గేమింగ్ మరియు సోషల్‌మీడియాపై ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ఆల్ ఇండియా గేమ్ డెవలపర్స్ ఫోరమ్ సహకారంతో కర్నాటక ప్రభుత్వం ఈ క్రింది వాటిలో ఏది ప్రారంభించింది?**

1. డిజిటల్ డిటాక్స్ 2. డిజిటల్ వన్ స్టాప్
3. డిజిటల్ స్మార్ట్ 4. డిజిటల్ బెంగుళూరు వన్

**97. అంతర్జాతీయ విద్యా దినోత్సవం 2024 యొక్క నేపథ్యం ఏమిటి?**

1. లెర్నింగ్ ఫర్ పీపుల్, ప్లానెట్, ప్రోస్పెరిటీ & పీస్
2. టూ ఇన్వెస్ట్ ఇన్ పీపుల్, ప్రియారిటీజ్ ఎడ్యుకేషన్
3. లెర్నింగ్ ఫర్ లాస్టింగ్ పీస్
4. ఎడ్యుకేషన్ - ఏ కీ డ్రైవర్ ఫర్ ఇంక్లూషన్ & ఎంపవర్మెంట్

**98. ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి.**

1. భారతదేశపు మొదటి నేషనల్ హైవే స్టీల్ స్లాగ్ రోడ్ ఎన్‌హెచ్ 66 ముంబై-గోవా జాతీయ రహదారిపై నిర్మించబడింది.
2. స్టీల్ స్లాగ్ టెక్నాలజీని ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ మరియు సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ అభివృద్ధి చేసాయి.
3. ఐజిబిసి-సిఆర్ఆర్ఐ సాంకేతిక మార్గదర్శకత్వంలో జెఎస్‌డబ్ల్యు స్టీల్, ఎన్‌హెచ్-66 ముంబై గోవా జాతీయ రహదారిపై 1 కి.మీ. నాలుగు లేన్ స్టీల్ స్లాగ్ రోడ్డు ను నిర్మించింది.

పైన ఇచ్చిన ప్రకటనలలో ఏది/ఏవి సరైనవి?

1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 1, 2 మాత్రమే 4. 2 , 3 మాత్రమే




**99. ఇటీవలి వార్తల్లో కనిపిస్తున్న ది హుసావిక్ ఎక్స్‌ప్లోరేషన్ మ్యూజియం ఏ దేశానికి చెందినది?**

1. పోలాండ్ 2. బల్గేరియా
3. సెయింట్ లూసియా 4. ఐస్లాండ్

**100. మిలాన్ 2024 గురించి క్రింది ప్రకటనలను పరిగణించండి**

1. మిలాన్ 2024 అనేది దక్షిణ నౌకాదళ కమాండ్ ఆధ్వర్యంలో 2024 ఫిబ్రవరి 19 నుండి 27 వరకు నిర్వహించబడుతున్న మల్టీ లాటరల్ నెవల్ ఎక్సర్‌సైజ్ యొక్క 12వ ఎడిషన్
2. మిలాన్ 2024యొక్క హార్బర్ దశ 2024 ఫిబ్రవరి 19 నుండి 25 వరకు ఉంటుంది. మరియు సముద్రంలో కలిసి పనిచేసే బహుపాక్షిక శక్తుల అనుభవాలను పంచుకోవటం లక్ష్యంగా పెట్టుకుంది.
3. మిలాన్ 2024 యొక్క సముద్ర దశ 2024 ఫిబ్రవరి 22 నుండి 27 వరకు నిర్వహించబడుతుంది మరియు ఆసక్తి ఉన్న సముద్ర విషయాలను చర్చించడానికి మరియు పరిష్కారాలను పంచుకోవడానికి పాల్గొనే నౌకాదళాలకు వేదికను అందిస్తుంది.

పైన ఇచ్చిన ప్రకటనలలో ఏవి సరైనవి?

1. 1 , 2 మాత్రమే 2. 2 , 3 మాత్రమే
3. 1,2 , 3 4. పైవేవీ కావు

**101. పరిరక్షణ మరియు పర్యావరణ సమతుల్యత పట్ల నిబద్ధతను చాటిచెబుతూ మంచు చిరుతను తమ జాతీయచిహ్నంగా ఏ దేశం అధికారికంగా ప్రకటించింది?**

1. కజకిస్తాన్ 2. మొజాంబిక్
3. కిర్గిజిస్తాన్ 4. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ ద కాంగో

**102. గ్లోబల్ బయో ఫ్యూయల్ అలయన్స్ 9 సెప్టెంబరు, 2023న జి20 సమ్మిట్ సందర్భంగా ప్రారంభించబడినది. క్రింది జి20 యేతర దేశాలలో ఏవి గ్లోబల్ బయో ఫ్యూయల్ అలయన్స్ (జిబిఏ)కి మద్ధతు ఇస్తున్నాయి?**

1. పరాగ్వే 2. శ్రీలంక 3. గయానా
4. సీషెల్స్ 5. చిలీ 6. ఫిన్లాండ్

1. 1,2,3,4 మరియు 5
2. 2,3,4,5 మరియు 6
3. 1,3,4,5 మరియు 6
4. 1,2,3,4 మరియు 6

**103. గుజరాత్ ప్రభుత్వం ఎవరి సహకారంతో దేశంలోనే మొట్టమొదటి సబ్‌మెరైన్ టూరిజంను ప్రారంభించనుంది?**

1. హంటింగ్టన్ ఇంగాల్స్ ఇండస్ట్రీస్
2. దేవూ షిప్ బిల్డింగ్ మరియు మెరైన్ ఇంజనీరింగ్ కో. లిమిటెడ్
3. మజాగాన్ డాక్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్
4. జనరల్ డైనమిక్స్ కార్పోరేషన్

**104. జర్మనీకి చెందిన కంపెనీ పెప్పర్ మోషన్ ఈవీ (ఇవి) బస్సులు మరియు ట్రక్కుల తయారీ యూనిట్‌కి సంబంధించి ఏ ప్రాంతాల్లో 800 ఎకరాల్లో రూ.4,640 కోట్లు పెట్టుబడి పెట్టనుంది.**

1. బద్వేల్, వైఎస్ఆర్ కడప
2. సోమందేపల్లి మండలం, అనంతపురం
3. అచ్యుతాపురం, విశాఖపట్నం
4. పుంగనూరు, చిత్తూరు

**105. ప్రైవేటు రంగంలో వారి స్థానిక నివాసితులకు 75% రిజర్వేషన్ హామీనిచ్చే చట్టాన్ని ఏ రాష్ట్రంలో హైకోర్టు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ కొట్టివేసింది?**

1. కర్ణాటక 2. హర్యానా
3. జార్ఖండ్ 4. ఆంధ్రప్రదేశ్

**106. ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి.**

1. జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో క్లీన్ గంగా నేషనల్ మిషన్ నేతృత్వంలో గ్లోబల్ రివర్ సిటీస్ అలయన్స్ కాప్ 28 సదస్సు నందు న్యూఢిల్లీలో ప్రారంభించబడింది.
2. గ్లోబల్ రివర్ సిటీస్ అలయన్స్ అనేది 11 దేశాలలో 275 పైబడి ప్రపంచ నదీ పట్టణాలను కలుపుకొనిపోయే ఒక ప్రత్యేకమైన కూటమి
3. గ్లోబల్ రివర్ సిటీస్ అలయన్స్ ప్రపంచంలోనే మొట్టమొదటిది.

పైన ఇచ్చిన ప్రకటనలలో ఏది/ఏవి సరైనవి?

1. 1 మరియు 2 మాత్రమే 2. 1 మాత్రమే
3. 1 మరియు 3 మాత్రమే 4. 2 , 3 మాత్రమే

**107. ఈ క్రింది వాటిలో ఏది తప్పుగా జత చేయబడింది?**

1. జగనన్న చేదోడు : ఇది రజక మరియు నాయీ బ్రాహ్మణులకు మెరుగైన జీవనోపాధి కోసం సంవత్సరానికి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేస్తుంది.
2. జగనన్న తోడు : అర్హులైన పేద, సన్న మరియు చిన్న వ్యాపారులకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఇది రూ.10,000 వరకు పెట్టుబడి సహాయం కింద రుణాలను అందిస్తుంది.
3. జగనన్న జీవక్రాంతి పథకం : బిసి, యస్‌సి మరియు యస్‌టి వర్గాలకు చెందిన మహిళలకు సాధికారత మరియు సామాజిక స్థిరత్వాన్ని అందించడం దీని లక్ష్యం. ఈ పథకం కింద లబ్దిదారులకు గొర్రెలు మరియు మేకలు యూనిట్లు అందుతాయి.
4. వైఎస్ఆర్ నవోదయం పథకం : రవాణా రంగంలో ఉద్యోగ అవకాశాలను సృష్టించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం దీని లక్ష్యం.

**108. ఇండో ఇజ్రాయెల్ అగ్రికల్చర్ ప్రాజెక్టు కింద ది సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ వెజిటబుల్స్ & స్పైసెస్ ను ఎక్కడ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించబడింది?**

1. అన్నమయ్య జిల్లా
2. అల్లూరి సీతారామరాజు జిల్లా
3. పల్నాడు జిల్లా
4. గుంటూరు జిల్లా.

**109. ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి.**

1. విజయవాడ రైల్వే స్టేషన్‌కి లీడర్‌షిప్ ఇన్ ఎనర్జీ & ఎన్విరాన్‌మెంటల్ డిజైన్ (లీడ్), యుఎస్ఏ ద్వారా అత్యధిక ప్లాటినం రేటింగ్‌తో గ్రీన్ రైల్వే స్టేషన్ సర్టిఫికేషన్ లభించింది.
2. దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో ప్లాటినం రింగ్‌ను గెలుచుకున్న మొదటి రైల్వే స్టేషన్ విజయవాడ.

పైన ఇచ్చిన ప్రకటనలలో ఏది/ఏవి సరైనవి?

1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 1 మరియు 2 4. **పైవేవీ కావు.**

**110. జనవరి 1, 2024 నుండి బ్రిక్స్ బ్లాక్‌లో ఈ క్రింది దేశాలలో ఏవి సభ్యత్వాన్ని పొందాయి?**

**1. ఈజిప్ట్ 2. అర్జెంటీనా**
**3. ఇండోనేషియా 4. ఇథియోపియా**
**5. సౌదీ అరేబియా**

1. 1, 2 మరియు 3 2. 2,3 మరియు 5
3. 1,3 మరియు 5 4. 1,4 మరియు 5

**111. పీ.ఎం. విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించి సరికాని ప్రకటనను గుర్తించండి.**

1. నాన్ మెకనైజ్డ్ బోట్లు కలిగి ఉన్న మత్స్యకారులకు పూర్తిస్థాయి సహకారం అందించడానికి భారతప్రభుత్వం పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రారంభించింది.
2. పీ.ఎం. విశ్వకర్మ యోజన పథకం ద్వారా లబ్దిదారులకు రెండు విడతల్లో రూ.6 లక్షల వరకు తాకట్టు లేకుండా ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ రుణాలను అందిస్తుంది.

1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 1 మరియు 2 రెండూ 4. పైవేవీ కావు.

## జవాబులు

| | | | | |
|---|---|---|---|---|
| 61)3 | 62)2 | 63)4 | 64)4 | 65)3 |
| 66)3 | 67)1 | 68)3 | 69)4 | 70)4 |
| 71)2 | 72)4 | 73)4 | 74)1 | 75)3 |
| 76)4 | 77)4 | 78)3 | 79)4 | 80)4 |
| 81)1 | 82)3 | 83)2 | 84)1 | 85)1 |
| 86)2 | 87)4 | 88)4 | 89)3 | 90)3 |
| 91)4 | 92)2 | 93)1 | 94)3 | 95)4 |
| 96)1 | 97)3 | 98)1 | 99)4 | 100)2 |
| 101)3 | 102)4 | 103)3 | 104)4 | 105)3 |
| 106)4 | 107)4 | 108)3 | 109)4 | 110)4 |
| 111)3 | | | | |

# TSPSC Group-I, Group-II Exams

# తెలంగాణ జాగ్రఫీ

## తెలంగాణ భౌగోళిక స్వరూపాలు

- తెలంగాణను భౌగోళికంగా మూడు ప్రాంతాలుగా విభజించవచ్చు.
  1. దక్కన్ పీఠభూమి
  2. పశ్చిమ కనుమలు
  3. తూర్పు కనుమలు
- తెలంగాణ పీఠభూమి దక్షిణ భారతదేశంలోని పురాతన దక్కన్ పీఠభూమిలో ఉంది.
- ఈ పీఠభూమి తెలంగాణలో అన్ని జిల్లాలో విస్తరించి ఉంది.
- మిసోజాయిక్ కాలానికి చెందిన దక్కన్ పీఠభూమి అగ్నిమయ ఉదర విచ్ఛేదనం వలన లావా పెల్లుబికి ఘనీభవించడం వల్ల ఏర్పడింది.
- ఈ పీఠభూమి తెలంగాణలో 150 నుండి 600 మీటర్ల నిమ్నోన్నతలతో ఉంది.
- తెలంగాణ పీఠభూమి ఒక పెనిప్లేన్
- పెనిప్లేన్ అనగా నది క్రమక్షయ వలన ఏర్పడిన మైదానాలు.
- పెనిప్లేన్ మైదానాలలో అక్కడక్కడా మిగిలిపోయిన ఒంటరి మరియు కఠిన శిలాభాగాలే /బోడి గుట్టలనే మొనాడ్ నాక్స్ అని పిలుస్తారు.
- తెలంగాణ ప్రాంతం కొన్ని బిలియన్ సం.ల నుండి క్రమక్షయానికి గురై వితోషికరణ చర్యల వలన అవశిష్ట పీఠభూమిగా ఏర్పడింది.
- తెలంగాణ పీఠభూమి ఈ క్రింది శిలలను కలిగి ఉన్నాయి.

**1) ఆర్కియన్ శిలలు :** ఇవి పురాతన శిలలు. ఇవి 2500–4000 మిలియన్ సం.ల క్రితం ఏర్పడినవి. ఇందులో ఇనుప ఖనిజం లభిస్తుంది.

**2) బసాల్ట్ శిలలు :** వీటినే అగ్నిపర్వత శిలలు అంటారు. లావా వేగంగా చల్లబడుట వలన ఏర్పడుతాయి.

**3) గోండ్వానా శిలలు :** ఇవి వృక్ష సంబంధ శిలలు. వీటిలో లభించే ప్రధాన ఖనిజం బొగ్గు.

**4) దక్కన్ నావలు :** పీఠభూమి ప్రాంతంలో లావా బయటకు వచ్చి పొరలు పొరలుగా చల్లారుట వలన దక్కన్ నావలు ఏర్పడ్డాయి.

**పశ్చిమ కనుమలు :**

- పశ్చిమ కనుమలు సహ్యాద్రి శ్రేణి మరియు అజంతా శ్రేణి నుండి విడిపోయి ఆగ్నేయ దిశగా ఆదిలాబాద్ జిల్లా గుండా తెలంగాణలోకి ప్రవేశిస్తాయి.

**సాత్నాల పర్వత శ్రేణిలోని కొండలు :**

1. నిర్మల్ గుట్టలు, గోలి కొండలు : నిర్మల్, ఆదిలాబాద్. వీటిలో ఎత్తైన శిఖరం మహబూబాఘాట్ బేకర్స్ స్వర్గ ధామము అని పిలుస్తారు.
2. సాత్‌మాల కొండలు : ఆదిలాబాద్
3. సిర్నాపల్లి కొండలు : నిజామాబాద్. (కాయాతి లంబాడీలు) సిద్దుల గుట్టలు : ఆర్మూర్, రాకాసి గుట్టలు–బోధన్.
4. రాఖీ కొండలు : సిరిసిల్ల, జగిత్యాల, కరీంనగర్
5. రామగిరి కొండలు : పెద్దపల్లి
6. సిర్వూరు కొండలు : కొమురంభీం ఆసిఫాబాద్
7. కిందికల్ కొండలు : భద్రాద్రి, మహబూబ్‌నగర్, భూపాలపల్లి
8. పాండవ గుహలు : భూపాల్‌పల్లి
9. కనిగిరి కొండలు : ఖమ్మం

- సిరిసిల్ల : నాంపల్లి గుట్ట, ధర్‌సాబుల గుట్ట. పాణడవ గుహల్లో ఎత్తైన శిఖరం ధోలిగుట్ట (965 మీ.)

**బాల్‌ఘాట్ పర్వత శ్రేణిలోని కొండలు :**

1. అనంతగిరి కొండలు : వికారాబాద్ (అనంతపద్మనాభస్వామి)
2. రాచకొండలు : దేవరకొండ (నల్గొండ) రంగారెడ్డి.
3. రాయగిరి కొండలు : భువనగిరి యాదాద్రి

**3) తూర్పు కనుమలు :-**

1. నల్లమల కొండలు : మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నల్గొండ (కృష్ణా–పెన్నా నదుల మధ్య)
2. అమ్రాబాద్ కొండలు : నాగర్ కర్నూల్
3. నంది కొండలు : నల్గొండ
4. షాబాద్ కొండలు : మహబూబ్‌నగర్

కొయిల్ కొండలు : మహబూబ్‌నగర్

5. యాదగిరి గుట్ట: భువనగిరి
6. సురేంద్రపురి గుట్ట : నల్గొండ
7. యేల్లిండ్ల కొండలు : ఖమ్మం
8. జూబ్లీహిల్స్ కొండలు : హైదరాబాద్
9. కీసర్‌గుట్ట : మేడ్చల్ మల్కాజ్‌గిరి
10. రాజగుట్ట, ఎర్రగుట్ట : భద్రాద్రి కొత్తగూడెం
11. పాపికొండలు : భద్రాద్రి కొత్తగూడెం (గోదావరి నది బైసన్ గార్జెస్)

- కామారెడ్డి – రాతికొండలు (చల్లప్ప కమిటి గుర్తించినది)
- సిద్దిపేట – లక్ష్మీదేవి పల్లి కొండ (తూర్పు కనుమలలో ఎత్తైనవి)




- సిద్దిపేట – బూజు గుట్టలు
- తెలంగాణలో ఎత్తైన ప్రాంతం – ధోలిగుట్ట (తెలంగాణ – ఛత్తీస్‌ఘడ్)

**1. క్రింది వాటిని జతపరుచుము.**

1. సాత్నలా కొండలు — ఎ. ఆసిఫాబాద్
2. రామగిరి కొండలు — బి. జగిత్యాల
3. రాఖీ గుట్టలు — సి. పెద్దపల్లి
4. కెరిమెరి ఘాట్స్ — డి. ఆదిలాబాద్

1. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2. 1–సి, 2–ఎ, 3–బి, 4–డి
3. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
4. 1–బి, 2–డి, 3–సి, 4–ఎ

**2. రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైన శిఖరం ఏది, ఏయే కొండలలో మరియు ఏ జిల్లాలో ఉంది.**

1. మహబూబ్‌ఘాట్ – నిర్మల్ గుట్టలు – నిర్మల్ జిల్లా
2. ధోలి గుట్ట – పాండవ గుహలు – భూపాలపల్లి
3. లక్ష్మీదేవరపల్లి – బూజు గుట్టలు – సిద్దిపేట
4. సీతమ్మకొండ – నల్లమల కొండలు – నాగర్ కర్నూల్

**3. క్రింది వాటిని పరిశీలింపుము**

ప్రతిపాదన (ఎ) – తెలంగాణ పీఠభూమి సమద్విబాహు త్రిభుజాకారంలో ఉంది.
కారణం (ఆర్) – ఇది స్పటిక రూపాంతర, అగ్ని శిలలతో ఆవరించి ఉన్నది.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ) కి (ఆర్) సరైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే కాని (ఎ)కి (ఆర్) సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**4. క్రింది వానిలో సరికాని జతను ఎంచుకొనుము.**

1. మహబూబ్‌నగర్ – కోయిల్ గుట్టలు
2. నాగర్ కర్నూల్ – అమాబాద్ గుట్టలు
3. వికారబాద్ – అనంతగిరి కొండలు
4. మహబూబాబాద్ –ఎల్లండ్లపాడు గుట్టలు

**5. తెలంగాణ పీఠభూమికి సరైన అంశాలను గుర్తించండి.**

ఎ. గ్రానైట్, నీస్ శిలా మిశ్రమాలచే ఉన్నది.
బి. బసాల్ట్ లావాతో కూడిన ప్రాంతం
సి. తెలంగాణలో అధికభాగం ఎర్రని మృత్తికలతో నున్నది.
డి. ముడతలు పడిన గోండ్వానా శిలలు బొగ్గు ఖనిజాలతో ఉన్నాయి.

1. ఎ మరియు బి
2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి
4. ఎ,బి,సి,డి

**6. తెలంగాణ రాష్ట్ర భూభాగం క్రింది వానిలో ఒక భూబాగం**

1. కేంద్ర ఉన్న భూభాగం
2. మాల్వా పీఠభూమి
3. దక్కన్ పీఠభూమి
4. చోటానాగపూర్ పీఠభూమి

**7. తెలంగాణలో తూర్పు కనుమలలో ఎత్తైన కొండ**

1. మహబూబాఘాట్ – నిర్మల్
2. లక్ష్మీదేవిపల్లి కొండ–సిద్దిపేట
3. కెరిమెరిఘాట్ – ఆసిఫాబాద్
4. కీసరగుట్ట – హైద్రాబాద్

**8. క్రింది వాటిని జతపరుచుము**

1. ఖమ్మం — ఎ. కనిగిరి కొండలు
2. భద్రాద్రి కొత్తగూడెం — బి. రాజు గుట్టలు
3. నల్గొండ — సి. నంది కొండలు
4. భువనగిరి — డి. రాయగిరి గుట్టలు

1. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3. 1–డి, 2–బి, 3–సి, 4–ఎ
4. 1–బి, 2–సి, 3–డి, 4–ఎ

**9. క్రింది వానిలో సరైన ప్రవచనాలను గుర్తించండి.**

ఎ. అమాబాద్ గుట్టలు కృష్ణా మరియు తుంగభద్ర నదుల మధ్య విస్తరించి ఉన్నాయి.
బి. సిర్నాపల్లి గుట్టలలో కాయతీ లంబాడీలు నివసిస్తున్నారు.
సి. నిర్మల్ గుట్టలు అత్యంత వెడల్పైన కొండలు
డి. కామారెడ్డి జిల్లాలోని రాతి కొండలను చల్లప్ప కమిటి ఇటీవల వీటిని గుర్తించింది.

1. ఎ మరియు బి
2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి
4. ఎ, బి, సి, డి

**10. ఖమ్మం జిల్లాలోని పాపికొండలు క్రింది వానిలో దేని రూపాంతరాలు?**

1. పశ్చిమ కనుమలు
2. తూర్పు కనుమలు
3. సాత్పూరా పర్వతాలు
4. వింధ్య పర్వతాలు.

**11. అనంతపద్మనాభస్వామి దేవాలయం ఏ కొండల్లో ఉంది?**

1. షాబాద్ గుట్టలు, నల్లమల కొండలు
2. అమాబాద్ గుట్టలు
3. అనంతగిరి గుట్టలు
4. నందగిరి కొండలు.

**12. కింది వానిని జతపరుచుము**

| సముద్రమట్టం ఎత్తు ప్రాంతాలు | |
|---|---|
| 1. 600 మీ. కన్నా ఎక్కువ | ఎ. హైద్రాబాద్, రంగారెడ్డి |
| 2. 300 మీ. నుండి 600 మీ. | బి. నిజామాబాద్, మంచిర్యాల |
| 3. 300 మీ. కన్నా తక్కువ | సి. ఖమ్మం, భువనగిరి |

1. 1–ఎ,2–బి,3–సి
2. 1–సి,2–ఎ,3–బి
3. 1–బి,2–ఎ,3–సి
4. 1–సి,2–బి,3–ఎ

**13. తెలంగాణ పీఠభూమి విస్తరణ క్రింది ప్రాంతాలలో ఉన్నది**

ఎ. రామన్న పీఠభూమి
బి. మిర్యాలగూడ పీఠభూమి
సి. హుజూర్‌నగర్ పీఠభూమి
డి. దేవరకొండ పీఠభూమి

1. ఎ మరియు బి
2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి
4. ఎ,బి,సి,డి

**14. క్రింది వాటిని పరిశీలింపుము**

ప్రతిపాదన (ఎ) – తెలంగాణ ప్రాంతం వివిధ భౌమ శిలా విన్యాసాలతో ధార్వార్ సమూహానికి చెందినది.
కారణం (ఆర్) – ఇది దక్షిణ భారత్‌లోని అతి పురాతన పీఠభూమిలో ఉంది.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరైన వివరణ
2. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే కాని (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**15. నిజామాబాద్‌లోని సిర్నాపల్లి గుట్టలు క్రింది వానిలో దేని రూపాంతరాలు?**

1. తూర్పు కనుమలు
2. పశ్చిమ కనుమలు
3. వింధ్య పర్వతాలు
4. సాత్పూరా పర్వతాలు

**16. తెలంగాణ రాష్ట్ర భౌమ శిలా విన్యాసం ఏవి?**

ఎ. ఆర్కియన్ భౌమ వ్యవస్థ
బి. దక్కన్ ట్రాప్ భౌమ వ్యవస్థ
సి. టిబెట్ పీఠభూమి
డి. చోటానాగపూర్ పీఠభూమి

1. ఎ మరియు బి
2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి
4. ఎ,బి,సి,డి

**17. క్రింది వానిలో సరైన అంశాలను గుర్తించండి.**

ఎ. ఎల్లండ్లపాడ్ గుట్టలు ఖమ్మంలో ఉన్నాయి.
బి. రామగిరి కొండలు పెద్దపల్లిలో ఉన్నాయి.
సి. నాంపల్లి గుట్టలు సిరిసిల్లలో ఉన్నాయి.
డి. రాఖీ గుట్టలు కరీంనగర్‌లో ఉన్నాయి.

1. ఎ మరియు బి
2. బి మరియు సి
3. ఎ,బి మరియు సిఓ
4. ఎ,బి,సి మరియు డి

**18. బేకర్స్ స్వర్గధామము అని దేనిని పిలుస్తారు?**

1. మహబూబాఘాట్
2. ధోళి గుట్ట
3. పాండవుల గుట్ట
4. రాఖీ గుట్ట

**19. కృష్ణా మరియు తుంగభద్ర నదుల మధ్య ఉన్న కొండలు?**

1. బూజు గుట్టలు
2. రాచకొండలు
3. నల్లమల కొండలు
4. పాండవ గుహలు

**20. దోలిగుట్ట శిఖరం ఏయే రాష్ట్రాల సరిహద్దుల్లో ఉంది?**

1. తెలంగాణ – మహారాష్ట్ర
2. తెలంగాణ – ఛత్తీస్‌ఘడ్
3. తెలంగాణ – ఆంధ్రప్రదేశ్
4. తెలంగాణ – కర్ణాటక

**జవాబులు :**

1)3, 2)2, 3)1, 4)4, 5)4, 6)3, 7)2, 8)1, 9)4, 10)2, 11)3, 12)1, 13)4, 14)1, 15)2, 16)1, 17)4, 18)1, 19)3, 20)2



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# DSC మనోవిజ్ఞానశాస్త్రము

(గత వారం తరువాయి...)

37. ఒక విషయాన్ని ప్రయోగం చేయకుండా సిద్ధాంత రీత్యా చదివి గుర్తు పెట్టుకోవడాన్ని ఏమంటారు?
1. క్రియాత్మక స్మృతి 2. సంసర్గ స్మృతి
3. బట్టీ స్మృతి 4. నిష్క్రియాత్మక స్మృతి

38. ఒక విషయాన్ని ఎక్కువ కాలం జ్ఞాపకం ఉంచుకోవడాన్ని ఏమంటారు?
1. క్రియాత్మక స్మృతి 2. దీర్ఘకాలిక స్మృతి
3. బట్టీ స్మృతి 4. తార్కిక స్మృతి

39. ఒక విషయాన్ని స్వయంగా చేయడం ద్వారా గుర్తుంచుకోవడాన్ని ఏమంటారు?
1. సంసర్గ స్మృతి 2. తార్కిక స్మృతి
3. క్రియాత్మక స్మృతి 4. నిష్క్రియాత్మక స్మృతి

40. ఒక విషయాన్ని కొన్ని సెకండ్లు మాత్రమే గుర్తుంచుకోవడాన్ని ఏమంటారు?
1. బట్టీ స్మృతి 2. దీర్ఘకాలిక స్మృతి
3. తార్కిక స్మృతి 4. స్వల్పకాలిక స్మృతి

41. ఒక విషయాన్ని ఇంతకు ముందెవ్వుడో చూసినట్లు భ్రమ కలగడాన్ని ఏమంటారు?
1. పునఃస్మరణ 2. పునరభ్యసనం
3. దెజావు 4. గుర్తింపు

42. గుర్తింపు గణన సూత్రం ....?
1. (తప్పులు – ఒప్పులు) / మొత్తం x 100
2. (ఒప్పులు-తప్పులు) / తప్పులు x 100
3. (ఒప్పులు-తప్పులు) / మొత్తం x 100
4. (ఒప్పులు – తప్పులు) / ఒప్పులు x 100

43. ధారణను మాపనము చేయడానికి పొదుపు పద్ధతిని ప్రవేశపెట్టినవారు ఎవరు?
1. థార్న్‌డైక్ 2. ఎబ్బింగ్‌హాస్
3. పావ్‌లోవ్ 4. గాల్టన్

44. పొదుపు పద్ధతి (లేక) గణనకు సూత్రం...?
1. (అసలు ప్రయత్నాలు–పునరభ్యసనప్రయత్నాలు) / అసలు ప్రయత్నాలు X100
2. (పునరభ్యసన ప్రయత్నాలు–అసలు ప్రయత్నాలు) / అసలు ప్రయత్నాలు X100
3. (అసలుప్రయత్నాలు –పునరభ్యసనప్రయత్నాలు) / మొత్తం X100
4. (అసలుప్రయత్నాలు –పునరభ్యసనప్రయత్నాలు) / పునరభ్యసన ప్రయత్నాలు X100

45. ఇంతకు ముందు అభ్యసించిన విషయాన్ని పూర్తిగా గానీ, పాక్షికంగాగాని మరచిపోవడాన్ని ఏమంటారు?
1. స్మృతి 2. గుర్తింపు
3. విస్మృతి 4. పునఃస్మరణ

46. పూర్తిగా నేర్చుకున్న విషయాల కంటే మధ్యలో ఆపివేసిన విషయాలు జ్ఞాపకం ఉంటాయని చెప్పేది?
1. దెజావూ 2. జైగార్నిక్ ప్రభావం
3. పునఃస్మరణ 4. స్మృతి

47. క్రింది వాటిలో విస్మృతికి సంబంధించిన సిద్ధాంతం కానిది ఏది?
1. నిరుపయోగ సిద్ధాంతం
2. మల్టీఫ్యాక్టర్ సిద్ధాంతం
3. మోటివేషనల్ సిద్ధాంతం
4. స్టిమ్యులస్ ఎన్‌కోడింగ్ సిద్ధాంతం




48. ఒక వ్యక్తి స్మృతి పూర్తిగా నాశనం కావడాన్ని ఏమంటారు?
1. అవరోధము 2. అమ్నీషియా
3. దమనము 4. విస్మృతి

49. ఒక పదం గుర్తుకురాగానే దానికి సంబంధించిన అంశాలు గుర్తుకు రావడం ?
1. కొండగుర్తులు 2. దమనము
3. భావాల సంసర్గము 4. అవరోధం

50. స్వల్పకాలిక స్మృతిలో ఒక విషయం గుర్తుండే ఎక్కువ సమయం?
1. 15-20 సెకన్లు 2. 18-20 సెకన్లు
3. 30 సెకన్లు 4. 40-45 సెకన్లు

51. ఆలోచన అనేది ఒకే దశలో జరిగితే...?
1. సమైక్య చింతనం 2. మూర్త చింతనం
3. స్వైర చింతనం 4. విభిన్న చింతనం

52. సంక్లిష్టమైన సమస్యలను వివిధ కోణాలనుపరిశీలించి హేతుబద్ధంగా పరిష్కరించడాన్ని ఏమంటారు?
1. అమూర్త చింతనం 2. స్వైర చింతనం
3. మూర్త చింతనం 4. మననశీల చింతనం

53. ఆలోచన మొట్టమొదటి మెట్టు ఏది?
1. లక్ష్యం 2. సంఘర్షణ
3. కోరిక 4. కుంఠనం

54. మూడు, పెద్ద, ఎర్రని ఆపిల్ పండ్లు అనే భావన దేనికి సంబంధించినది?
1. సంయోజక భావన 2. సంబంధిత భావన
3. వియోజక భావన 4. ఏదీ కాదు

55. అవధాన విస్తృతిని పరీక్షించడానికి ఉపయోగించే పరికరం ఏది?
1. చక్మర్ బోర్డు 2. పిరమిడ్ పజిల్
3. టాచిస్టోస్కోప్ 4. మెమరీ డ్రమ్

56. సాధనా ప్రేరణ మీద విస్తృతంగా పరిశోధన చేసిన వ్యక్తి ఎవరు?
1. అట్కిన్‌సన్ 2. మెక్లీలాండ్, అతని సహచరులు
3. క్రో అండ్ క్రో 4. గిల్‌ఫర్డ్

57. సాధనా ప్రేరణను మాపనం చేయడానికి ఉపయోగించే సాధనమేది?
1. టాట్ 2. బినెట్స్ స్కేల్
3. థర్‌స్టన్ స్కేల్ 4. సెమాంటిక్ డిఫరెన్షియల్ స్కేల్

58. పర్సోనా అనే పదం ఏ భాషా పదములోనిది?
1. గ్రీకు 2. ఫ్రెంచి
3. లాటిన్ 4. జర్మనీ

59. పర్సోనా అనే పదానికి అర్థము ఏమిటి?
1. లాగు 2. ముసుగు
3. తలపాగ 4. ఏదీకాదు

60. వ్యక్తి పరిసరాలకు సర్దుబాటు చేసుకొనేటట్లు చేసే అంతర్గత మనో శారీరక శక్తుల గతి శీలక వ్యవస్థాపనే మూర్తి మత్వము అన్నది ఎవరు?
1. వాట్సన్ 2. థార్న్‌డైక్
3. అట్కిన్‌సన్ 4.ఆల్‌పోర్ట్

**జవాబులు**

37.4 38.2 39.3 40.4 41.3 42.3 43.2 44.1 45.3 46.2 47.4 48.2 49.3 50.2 51.1 52.4 53.1 54.1 55.3 56.2 57.1 58.3 59.2 60.4

# ఎకానమి

(7వ పేజీ తరువాయి...)

**34. ఫ్యాక్టర్ పేమెంట్ మెథడ్, డిస్ట్రిబ్యూటెడ్ షేర్ మెథడ్ అని కింది వానిలో ఏ పద్ధతిని అంటారు?**
ఎ. ఆదాయ మదింపు పద్ధతి
బి. ఉత్పత్తి మదింపు పద్ధతి
సి. వ్యయ మదింపు పద్ధతి డి. పైవన్నీ
జవాబు : ఎ

**35. కన్జంప్షన్ & ఇన్వెస్ట్‌మెంట్ మెథడ్, ఇన్‌కం డిస్పోజల్ మెథడ్ అని కింది వానిలో ఏ పద్ధతి నంటారు?**
ఎ. ఉత్పత్తి మదింపు పద్ధతి
బి. వ్యయ మదింపు పద్ధతి
సి. ఆదాయ మదింపు పద్ధతి డి. పైవన్నీ
జవాబు : బి

**36. ఎలాంటి ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొనకుండా పొందే ఆదాయాన్ని ఏమంటారు?**
ఎ. బదిలీ చెల్లింపులు బి.వాస్తవ తలసరి ఆదాయం
సి. వ్యయార్హ ఆదాయం డి. వ్యక్తిగత ఆదాయం
జవాబు : ఎ

**37. ఈ క్రింది వానిలో దేనిని జాతీయాదాయం అని కూడా అంటారు?**
ఎ. ఉత్పత్తికారకాల ఖరీదు దృష్ట్యా జీఎన్‌పి
బి. ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా ఎన్ఎన్‌పి
సి. ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా జీడిపి
డి. ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా ఎన్‌డిపి
జవాబు : బి

**38. దేశీయ ఉత్పత్తికి,స్థూల జాతీయోత్పత్తికి గల తేడా?**
ఎ.నికర విదేశీ పెట్టుబడులు
బి. నికర పరోక్ష పన్నులు సి. నికర విదేశీఆదాయం
డి. ఎ మరియు సి జవాబు : సి

**39. ఒక దేశంలో ఒక సంవత్సర కాలంలో శ్రమ,మూలధనం కలిపి సహజవనరుల సహాయంతో ఉత్పత్తి చేసే వస్తుసేవల నికర విలువను జాతీయాదాయం అని నిర్వచించినవారు?**
ఎ. జె.ఎమ్. కీన్స్ బి. పిగూ
సి. ఇర్వింగ్ ఫిషర్ డి. ఆల్ఫ్రెడ్ మార్షల్
జవాబు : డి

**40. భారతదేశంలో ఆర్థిక సంవత్సరానికి సంబంధించి క్రింది వాటిలో సరైన వ్యవధి**
ఎ. ఏప్రిల్ 1 నుండి మార్చి 31 వరకు
బి. మార్చి 1 నుండి ఏప్రిల్ 30 వరకు
సి. ఏప్రిల్ 1 నుండి మార్చి 1 వరకు
డి. మార్చి 1 నుండి ఏప్రిల్ 1 వరకు జవాబు : ఎ

**41. భారతదేశంలో జాతీయాదాయాన్ని అంచనా వేయడానికి కింది వానిలో ఏ సంస్థ బాధ్యత వహిస్తుంది?**
ఎ.నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ (ఎన్ఎస్ఓ)
బి. సెంట్రల్ స్టాటిస్టికల్ ఆఫీస్ (సిఎస్ఓ)
సి. నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్ఎస్ఎస్ఓ)
డి. నేషనల్ స్టాటిస్టికల్ కమిషన్ (ఎన్ఎస్‌సి)
జవాబు : బి

**42. క్రింది వానిలో ఒక దేశ సగటు ఆదాయానికి గల మరొక పేరు**
ఎ. తలసరి ఆదాయం బి. బదిలీ చెల్లింపులు
సి. ద్రవ్యోల్బణ రేటు డి. ప్రతిద్రవ్యోల్బణం
జవాబు : ఎ

**43. జాతీయాదాయ గణన ప్రారంభమైన సంవత్సరం**
ఎ. 1952 బి. 1954 సి. 1958 డి. 1960
జవాబు : బి

**44. దాదాభాయ్ నౌరోజీ జాతీయాదాయాన్ని లెక్కించిన సంవత్సరం** జవాబు : డి
ఎ. 1865 బి. 1866 సి. 1867 డి. 1868

**45. భారత గణాంకాల పితామహుడు**
ఎ. దాదాబాయి నౌరోజి బి. డిఆర్ గాడ్గిల్
సి. ప్రశాంత చంద్ర మహలనోబిస్
డి. వికెఆర్‌వి రావు జవాబు : సి

**46. వెల్త్ & టాక్సెబుల్ కెపాసిటీ ఆఫ్ ఇండియా గ్రంథ రచయిత**
ఎ. పి.సి. మహలనోబిస్ బి. సైమన్ కుజ్నెట్స్
సి. ఇర్వింగ్ ఫిషర్ డి. షా, కంబటా
జవాబు : డి

**47. సాంఘిక గణన అనే భావనను తెలిపిన వారు**
ఎ. ఆర్థర్ లూయిస్ బి. సైమన్ కుజ్నెట్స్
సి. మిడ్ డి. స్టోన్
1. ఎ,సి 2. ఎ,డి 3. బి,డి 4. సి , డి
జవాబు : 4

**48. జాతీయాదాయ గణనకు 2011-12ను ఆధార సంవత్సరంగా ఏ కమిటీ సిఫారసుల మేరకు తీసుకున్నారు?**
ఎ. రంగరాజన్ కమిటీ
బి. సురేష్ టెండూల్కర్ కమిటి
సి. కె. సుందరం కమిటి
డి. రవీంద్ర & ధొలకియ కమిటి జవాబు : సి

**49. కేంద్ర గణాంక సంస్థ (సిఎస్ఓ) మరియు నేషనల్ శాంపిల్ సర్వే సంస్థ (ఎన్ఎస్ఎస్ఓ)లను విలీనం చేసి జాతీయ గణాంక సంస్థ (ఎన్ఎస్ఓ)ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేసారు?**
ఎ. 23 మార్చి 2018 బి. 23 మార్చి 2019 సి. 23 మే 2018 డి. 23 మే 2019
జవాబు : డి

**50. జాతీయాదాయ గణనలో కింది వాటిలో ఏ అంశాలను ఆచరణాత్మక సమస్యలుగా పరిగణిస్తారు?**
ఎ. పన్నుభారం నుండి తప్పించుకోవడానికి తప్పుడు లెక్కలను చూపడం
బి. రైతుల నిరక్షరాస్యత కారణంగా ఆదాయ, వ్యయ వివరాలను సరిగ్గా నిర్వహించలేకపోవడం
సి. తరుగుదల అంచనా
డి. వృత్తి ప్రత్యేకీకరణ లేకపోవడం
1. ఎ,బి మరియు డి 2. ఎ మరియు సి
3. బి, సి & డి 4. సి,డి మాత్రమే
జవాబు : 1

**51. మార్కెట్ ధరల్లో స్థూల జాతీయోత్పత్తి నుండి పరోక్ష పన్నులను మినహాయించి, సబ్సిడీలను కలపడం ద్వారా వచ్చే ఆదాయాన్ని ఏమంటారు?**
ఎ. ప్రస్తుత ధరలలో జాతీయాదాయం
బి. మార్కెట్ ధరలలో జాతీయాదాయం
సి. ఉత్పత్తికారకాల ఖరీదు దృష్ట్యా జాతీయాదాయం
డి. వ్యయార్హ ఆదాయం జవాబు : సి

**52. ఈ క్రింది ఏ రంగాలలో జాతీయాదాయం అంచనా వేయడానికి ఆదాయ మదింపు పద్ధతిని వాడుతాము?**
జవాబు : డి
ఎ. విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా
బి. రవాణా, నిల్వ, కమ్యూనికేషన్స్
సి. రిజిష్టరు కాని తయారీ సంస్థలు
డి. నిర్మాణరంగం (గ్రామీణ ప్రాంతం)

**53. ఈ క్రింది ఏ రంగాలలో జాతీయాదాయంను అంచనా వేయడానికి ఉత్పత్తి మదింపు పద్ధతిని ఉపయోగిస్తారు?** జవాబు : బి
ఎ. రిజిష్టరు కాని తయారీ సంస్థలు
బి. గనుల త్రవ్వకం, నిర్మాణ రంగం (పట్టణ ప్రాంతం)
సి. బాంకింగ్ డి. భీమా

**54. నామమాత్రపు స్థూల దేశీయోత్పత్తి పరంగా (జిడిపి)ప్రపంచంలో నాల్గవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న దేశం** జవాబు : ఎ
ఎ. జర్మనీ బి. రష్యా
సి. జపాన్ డి. భారత్

సూర్య



# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**ఫిబ్రవరి 26 - మార్చి 3**

- పాకిస్థాన్ ప్రధానమంత్రిగా షెహబాజ్ షరీఫ్ రెండోసారి ఎన్నికయ్యారు. పాక్ జాతీయ అసెంబ్లీలో 336 మంది సభ్యులు గల సభలో పాకిస్థాన్ ముస్లిం లీగ్- నవాజ్(పీఎంఎల్-ఎన్) అభ్యర్థి షెహబాజ్ షరీఫ్ 201 ఓట్లు సాధించారు. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు చెందిన పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పీటీఐ) పార్టీ అభ్యర్థి ఒమర్ ఆయుబ్ ఖాన్‌కు 92 ఓట్లు వచ్చాయి. దీంతో పాకిస్థాన్ 24వ ప్రధానమంత్రిగా 72 ఏళ్ల షెహబాజ్ షరీఫ్ బాధ్యతలు స్వీకరించనున్నారు.
- చైనాలో మరో అత్యాధునిక, సూపర్ సోనిక్ అల్ట్రా హైస్పీడ్ ట్రైన్‌ను అభివృద్ధి చేశారు . ఆకృతిలో రైలును పోలి, వేగంలో విమానానికి తీసిపోని ఈ ట్రైన్‌కు 'టీ-ఫ్లైట్'గా నామకరణం చేశారు. దీనికి చక్రాలు ఉండవు. ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ శక్తితో ట్రాక్‌పై గాలిలో తేలియాడుతూ నడుస్తుంది. దీంతో పట్టాలు, చక్రాలమధ్య ఘర్షణ అనే సమస్యే ఉండకపోవడంతో లక్షిత వేగాన్ని రైలు సులభంగా అందుకో గలదు. వుహాన్ నుంచి బీజింగ్ (వెయ్యి కిలోమీటర్లు)కు అరగంటలో చేరుకొంటుంది. రైలుకు అవసరమైన శక్తిని సోలార్ ప్యానెల్స్ అందిస్తాయి. ఈ రైలు ప్రస్తుత వేగం గంటకు 623 కి.మీ అప్‌గ్రెడేషన్ అయ్యాక గంటకు 2 వేల కి.మీ వరకు ఉంటుంది. టీ-ఫ్లైట్ ప్రత్యేక ట్యూబ్ గుండా ప్రయాణిస్తుంది.
- వివిధ రంగాలలో చేపట్టిన దాతృత్వ కార్యక్రమాలకు ప్రముఖ దాత, మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్‌కు ప్రతిష్టాత్మకమైన కేఐఎస్ఎస్ (కిస్) మానవతా అవార్డు-2023ను ప్రదానం చేసింది.
- మా విదేశాంగ మంత్రి జోసెఫ్ వూని భారత ఆంగ్ల మీడియా ఇంటర్వ్యూ చేస్తే చైనాకు అభ్యంతరం దేనికని తైవాన్ ప్రశ్నించింది. భారత్, తైవాన్ దేశాలు పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాలో అంతర్భాగాలు కావని ఘాటుగా వ్యాఖ్యానించింది. చైనాకు తాము కీలు బొమ్మలం కాదని స్పష్టం చేసింది. పత్రికా స్వేచ్ఛ భారత్, తైవాన్ రెండు దేశాల ప్రజాస్వామ్యాల్లో ఉన్నదని తెలిపింది.
- గాజా నగరంపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో మానవతా సాయం కోసం ఎదురుచూస్తున్న 100 మంది పాలస్తీనియన్లు మృతి చెందగా, 740 మంది గాయపడ్డారు.
- భారతీ ఎంటర్‌ప్రైజెస్ అధినేత సునీల్ భారతీ మిట్టల్‌కు అరుదైన గౌరవం లభించింది. బ్రిటన్ ప్రభుత్వం అందించే ప్రతిష్ఠాత్మక నైట్‌హుడ్ పురస్కారం సునీల్ మిట్టల్‌ను వరించింది.
- సీనియర్ పీఎంఎల్-ఎన్ నాయకురాలు, మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ కూతురు మరియం నవాజ్(50) పంజాబ్ ప్రావిన్స్‌కు తొలి మహిళా ముఖ్యమంత్రిగా ఎన్నికై రికార్డు సృష్టించారు
- అశోక్ వీరరాఘవన్ అనే ఇండో-అమెరికన్ ఇంజినీర్‌కు టెక్సాస్ అత్యున్నత అకడమిక్ అవార్డు 'ఎడిత్ అండ్ పీటర్ ఓడన్నెల్' దక్కింది.
- రెండేండ్ల సుదీర్ఘ చర్చల అనంతరం నాటోలో స్వీడన్ సభ్యత్వం పొందటానికి మార్గం సుగమమైంది.
- ఇజ్రాయిల్ దాడుల నేపథ్యంలో పాలస్తీనా ప్రధాని మొహమ్మద్ సయ్యే రాజీనామా చేశారు
- రోదసి నుంచి ప్రపంచంలో ఎవరిపైన అయినా, ఎక్కడున్నా తీక్షణంగా నిఘా పెట్టగలిగే ఓ అత్యంత శక్తివంతమైన ఉపగ్రహాన్ని వచ్చే ఏడాది నింగిలోకి ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధమవుతున్నది. అమెరికా స్టార్టప్ 'అల్బెడో' రూపొందించిన ఈ ఉపగ్రహాన్ని భూమి ఉపరితలానికి కేవలం 100 మైళ్ల ఎత్తులో ప్రవేశపెట్టనున్నారు.
- ప్రపంచ క్రికెట్ టెస్టు చాంపియన్‌షిప్‌లో భారత జటు మళ్లీ అగ్రస్థానం కైవసం చేసుకుంది. స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్టులో న్యూజిలాండ్ చిత్తుగా ఓడడంతో విజయాల శాతం 64.58తో టీమిండియా అగ్రస్థానం కైవసం చేసుకుంది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలు వరుసగా రెండు, మూడు స్థానాల్లో కొనసాగుతున్నాయి.
- 'సజాతి ధ్రువాలు వికర్షించుకుంటాయి.. విజాతి ధ్రువాలు ఆకర్షించుకుంటాయి' అనేది ఇంతకాలంగా భౌతిక శాస్త్రంలో ఉన్న ప్రాథమిక సిద్ధాంతం. అయితే, ఇప్పుడు యూకేలోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధకులు ఈ సిద్ధాంతం తప్పని రుజువు చేస్తున్నారు. సజాతి కణాలు సమూహంగా ఏర్పడుతున్నట్టు పరిశోధకులు తేల్చారు. ద్రావకంలో ఒకే రకంగా చార్జ్ చేసిన సజాతి కణాలు కూడా పరస్పరం ఆకర్షిస్తాయని తేలింది. ద్రావకం స్వభావం, ఆమ్లత్వాన్ని బట్టి ఇది ఉంటుందని పరిశోధకులు గుర్తించారు. నీటిలో విజాతి కణాలు సమూహంగా ఏర్పడితే, ఇథనాల్‌లో సజాతి కణాలు సమూహంగా ఏర్పడుతున్నాయి. ఈ అధ్యయన వివరాలు నేచర్ నానోటెక్నాలజీ అనే జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.
- తీవ్రవాద ఇస్లామిక్ భావజాలంతో విద్వేషపూరిత ప్రసంగాలు చేసే ముస్లిం ప్రచారకులను దేశంలోకి రానీయకూడదని బ్రిటన్ నిర్ణయించింది.
- హైతీ నేషనల్ పెనిటెన్షియరీ జైలు నుంచి వందలాది మంది ఖైదీలు తప్పించుకున్నారు.
- కెనడా మాజీ ప్రధాని బ్రియాన్ ముల్రోనీ (84)(Brian Mulroney) కన్నుమూశారు.



SUPERSONIC TRAIN



## జాతీయం

**ఫిబ్రవరి 26 - మార్చి 3**

- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో త్వరలో చేపట్టనున్న గగన్‌యాన్ యాత్ర ద్వారా అంతరిక్షంలోకి వెళ్లే వ్యోమగాములను ప్రధాని నరేంద్రమోదీ దేశానికి పరిచయం చేశారు. తుంబాలోని విక్రమ్ సారాబాయి స్పేస్ సెంటర్ (బీఎస్ఎస్‌సీ)లో నిర్వహించిన కార్యక్రమంలో వ్యోమగాములుగా శిక్షణ పొందుతున్న ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధికారులు కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ శుభాంశు శుక్లాను పరిచయం చేశారు.
- జయంత్‌చౌదరికి చెందిన ఆర్‌ఎల్డీ పార్టీ అధికారికంగా బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేలో చేరింది.
- చైనా నుంచి పాకిస్థాన్‌కు అణు సంబంధ సరుకుతో వెళ్తున్న ఒక నౌకను ముంబైలోని న్హావా శెవా పోర్టులో భారత భద్రతా దళాలు అడ్డుకుని సీజ్ చేశాయి.
- రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి వారణాసి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయనున్నారు.
- 26/11 ముంబై బాంబు పేలుళ్ల ప్రధాన సూత్రధారి, లష్కరే తోయిబా సీనియర్ కమాండర్ అజామ్ ఛీమా మరణించాడు.
- ప్రముఖ పురావస్తు శాఖ శాస్త్రవేత్త డాక్టర్ అరుణ్‌కుమార్ శర్మ(90) కన్నుమూశారు. వృద్ధాప్య అనారోగ్య కారణాలతో ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లోని ఆయన నివాసంలోమరణించారు.
- జాతీయ పౌరుల రిజిస్టర్(ఎన్ఆర్‌సీ)ని తమ రాష్ట్రంలో అమలు చేయాలని మణిపూర్ శాసన సభ మరోసారి తీర్మానం చేసింది.
- కోల్‌కతాకు చెందిన భరతనాట్య, కూచిపూడి నృత్య కళాకారుడు అమర్‌నాథ్ ఘోష్‌ను అమెరికాలో దుండగులు కాల్చిచంపారు.
- 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.



- రూఫ్‌టాప్ సోలార్ స్కీమ్ 'పీఎం-సూర్యఘర్: ముఫ్తి బిజిలీ యోజన'కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు 78 వేల సబ్సిడీతో కోటి ఇండ్లకు ఉచిత విద్యుత్తు లభిస్తుంది.
- ఖనిజాల హక్కులపై పన్ను విధించే అధికారాన్ని భారత రాజ్యాంగం కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వలేదని, ఆ అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే ఇచ్చిందని సుప్రీంకోర్టు పేర్కొంది.
- దేశంలో చిరుతల సంఖ్య(అంచనా) పెరిగింది. 2018లో దేశ వ్యాప్తంగా 12,852 చిరుతలుండగా 2022 నాటి ఆ సంఖ్య 13,874కు చేరుకున్నది.
- ఇంటెల్ ఇండియా మాజీ హెడ్ అవతార్ సైనీ (68) నవీ ముంబైలో రోడ్డు ప్రమాదంలో మరణించారు.
- సివిల్, క్రిమినల్ కేసుల్లో దిగువ కోర్టు లేదా హైకోర్టు ఇచ్చిన స్టే ఆర్డర్ ఉత్తర్వులు ఆరు నెలల తర్వాత ఆటోమేటిక్‌గా రద్దు కావని సుప్రీంకోర్టు తెలిపింది
- 2,361 కోట్ల ఆదాయంతో దేశంలోనే ధనిక పార్టీగా బీజేపీ నిలిచింది.
- దేశంలో 2029 నుంచి లోక్‌సభతోపాటే అన్ని రాష్ట్రాల శాసనసభలు, స్థానిక సంస్థలకు ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వానికి లా కమిషన్ సిఫారసు చేసింది.
- ఒక అపరిచిత మహిళను 'డార్లింగ్' అని పిలవడం లైంగిక వేధింపుల కిందకే వస్తుందని, చట్ట ప్రకారం నిందితుడు శిక్షార్హుడేనని కలకత్తా హైకోర్టు స్పష్టంచేసింది.
- నీటి లోపల నిఘా కోసం ఐఐటీ మండి, ఐఐటీ పాలక్కడ్‌కు చెందిన పరిశోధకులు అధునాతన మెరైన్ రోబోను అభివృద్ధి చేశారు. సముద్ర జలాలు, ఇతర నీటి వనరుల్లో అట్టడుగుకు సైతం చేరుకొని పని చేసేలా ఈ రోబోను రూపొందించారు.
- పాఠశాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని లైంగిక కార్యకలాపాలను ప్రదర్శిస్తున్న ఉల్లూ యాప్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్‌సీపీసీఆర్) కేంద్రాన్ని కోరింది.
- ప్రసిద్ధ గాయకుడు, భగవద్గీత గాన, ప్రవచన, ప్రచార కర్త, భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఎల్‌వీ గంగాధరశాస్త్రికి కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు లభించింది.
- ప్రసిద్ధ కూచిపూడి కళాకారులు రాజారెడ్డి, రాధారెడ్డిలను అకాడమీ రత్నలుగా సంగీత నాటక అకాడమీ ఎంపిక చేసింది.
- ప్రముఖ కర్ణాటక సంగీత కళాకారిణి శ్వేతాప్రసాద్ 2022-23 సంవత్సరానికి ప్రతిష్ఠాత్మక ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార్‌కు ఎంపికయ్యారు.
- ఎమ్మెల్యే, ఎంపీ లంచాలు తీసుకుంటే విచారణ ఎదుర్కోవాల్సిందేనని సుప్రీంకోర్టు ధర్మాసనం సోమవారం సంచలన తీర్పు ఇచ్చింది. ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పును ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు.
- బీఎస్ఎఫ్ దళంలో తొలి మహిళా స్నైపర్‌గా సబ్ ఇన్‌స్పెక్టర్ సుమన్ కుమారి గుర్తింపు పొందారు.

## రాష్ట్రీయం

- తమిళనాడు మాజీ గవర్నర్ పీఎస్ రామ్మోహన్ రచించిన 'గవర్నర్‌పేట టు గవర్నర్స్ హౌజ్' పుస్తకాన్ని హైదరాబాద్‌లోని ఎంసీహెచ్‌ఆర్డీలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర క్రమంగా తగ్గుతున్నదని రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో నీలం సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, ఎన్టీఆర్ వంటివారు జాతీయ రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగారని, ఆ తర్వాత జైపాల్‌రెడ్డి, వెంకయ్యనాయుడు ఆ స్థాయిని కొంతవరకు నిలబెట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం తెలుగువారి పాత్ర కనిపించడమే లేదని, ఇది మన మనుగడకు, గుర్తింపునకు మంచి పరిణామం కాదని అభిప్రాయపడ్డారు.




జాతీయ స్థాయిలో హిందీ తర్వాత అత్యధికంగా మాట్లాడే భాష తెలుగు అని, అదేస్థాయిలో నాయకత్వం కూడా ఉండాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు.
- హైదరాబాద్‌లోని లాడ్‌బజార్ లక్క గాజులకు భౌగోళిక గుర్తింపు (జియోగ్రాఫికల్ ఇండికేషన్స్ రిజిస్ట్రేషన్స్ ట్యాగ్) లభించింది.
- రాష్ట్రంలోని 35 వేల అంగన్‌వాడీ కేంద్రాల్లో బయోమెట్రిక్ విధానం అమలు చేయాలని, అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు.
- తెలంగాణ రాష్ట్రానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ(ఐఐహెచ్‌టీ)ని మంజూరు చేస్తూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి లేఖ పంపింది.
- సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా, పీసీసీ సీపీఐ (ఎంఎల్), సీపీఐ (ఎంఎల్) ఆర్ఐ పార్టీలు కలిసి సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్‌గా ఏర్పడ్డాయి.
- ఢిల్లీలోని ఏపీ భవన్ విభజన పూర్తయింది ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం మొత్తం ఆస్తిలో ఏపీకి 58.32%, తెలంగాణకు 41.68% చెందే విధంగా రెండు రాష్ట్రాలు పరస్పరం ఆంగీకరించాయి
- హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు, కిమ్స్-ఉషా ముళ్లపూడి బ్రెస్ట్ క్యాన్సర్ వ్యవసాపక డైరెక్టర్ డాక్టర్ రఘురాంకు ప్రతిష్ఠాత్మక ఇండియా-యూకే అచీవర్స్ పురస్కారం లభించింది.
- తెలంగాణరాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్‌గా డాక్టర్ జీ చిన్నారెడ్డి బాధ్యతలు స్వీకరించారు.
- మేడిగడ్డ కుంగిన ఘటనపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) విచారణ కమిటీని ఏర్పాటు చేసింది.
- ప్రముఖ సినీ, జానపద నేపథ్య గాయకులు వడ్డేపల్లి శ్రీనివాస్ కన్నుమూశారు.
- నెలవారీ తలసరి వినియోగ వ్యయం(ఎంపీసీఈ) విషయంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలు రెండింటిలోనూ ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఆశాజనకంగా లేదు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఏపీలో ఈ వ్యయం పట్టణ ప్రాంతాల్లో రూ.6,782(జాతీయ స్థాయిలో 15వ స్థానం) ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో రూ. 4,870(జాతీయ స్థాయిలో 11వ స్థానం)గా ఉంది. తెలంగాణలో ఈ వ్యయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.4,802గా ఉండగా పట్టణ ప్రాంతాల్లో రూ.8,158గా ఉన్నట్టు జాతీయ గణాంక సర్వే కార్యాలయం నిర్వహించిన 'గృహ వినియోగ వ్యయ సర్వే 2022-23'లో వెల్లడైంది. జాతీయ స్థాయిలో ఈ సగటు.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వరుసగా రూ.3,773, రూ.6,459గా ఉండడం గమనార్హం.

